భగవద్గీత



మండపాక చిన జోగిరాజు

(కవిరాజ శ్రీ మహాకవి)

ఓం శ్రీ కృష్ణ పరబ్రహ్మణే గురుభ్యోన్నమః

భగవద్గీత

మండపాక చినజోగిరాజు

విషయసూచిక

భగవద్గీతాస్తుతి

క. గీతా కావ్యమె ధేనువు
గీతార్ధపు పాలు పిండు గోపాల్కృష్ణే
గీతా వత్సము పార్ధుడు
గీతార్ధము గ్రోలు వారు గోవిందాత్ముల్

సీ. ఆత్మావలోకనా ఆశ్రయంబై వెల్గు
పరమాత్మ జిజ్ఞాస ప్రబలమౌగ
భారతాంతర్గతో భాష్యమ్ము వేదార్ధ
వైభవ స్ఫూర్తిమై వరలు నెద్ది
సంశయ నివృత్తి సమయజ్ఞ బహు కీర్తి
అఖిలాండ జనులకు ఆత్మ బోధ
పరమార్ధ విస్ఫూర్తి పరమాత్ముచే మున్ను
ఆత్మ ప్రబోధితా అమల యుక్తి

తే. కార్య సిద్ధిగ వెలయనౌ కల్పతరువు
వ్యాసభగవానుచే నెద్ది వ్రాయబడియె
అట్టి యీ గీత అందర్కు అభిమతార్ధ
మోక్ష పథమైన సద్భక్తి ముక్తిదమ్ము

క. తరియింపరె వినియెందరొ
చరితార్ధులు అగుచు మున్ను జగదోద్ధరుడా
హరి తత్పర మతిమంతులు
దురితమ్ములు బాసి ముక్తి దోహద గీతన్

అంకితము

గీ. ఆత్మతత్పరు డవ్యయుం డమర వినుత
భక్తి జనముల బ్రోచునా భక్తి గురుని
కాత్మ భవుడైన పరమాత్ము కంతరాత్ము
కంకితమ్మీయనా గీత అభిమతమ్ము

భగవద్గీత – అర్జున విషాద యోగము

ధృతరాష్ట్రుడు :

క.	ధర ధర్మక్షేత్రము నా
	కురు సుక్షేత్రమ్మునందు కూడిన వారై
	కురు పాండవ యూధమ్ములు
	శర చాపనులేమి చేస్త్రు సంజయ చెపుమా!

సంజయుడు :

క.	కనుగొని సంజయుడపుడా
	అనియూధము నల్గడలను అమితోద్ధతిమై
	పని గొని దూకిన అర్జున
	తన గాండీవమును బట్టి, ధర్మోద్ధరణా!

అర్జునుడు :

క.	నేనీ పని బూనితి యే
	సేనానుల తోడ బోరి చెలగగ వలయున్
	దానం కనుగొన వలదే
	పోనిమ్మరదమును ముందుక్కు పురుషోత్తమయో!

కృష్ణుడు :

క.	అనుటయు కృష్ణుండప్పుడు
	కనుమదె యా కౌర్వ సేన గాండివ ధరుడా!
	అని మొన నున్నా యోద్ధను
	మనసైన గురుని కృపు నని మనసగు వారిన్

అర్జునుడు :

క.	కనులం జూచుచు వారిని
	తన తాతను గురుల బంధు ధరణీపతులన్
	అని గూల్చుట ధర్మ మ్మా!
	అని దల్చుచు అర్జునుండు ఆత్మోన్నతితోన్

తే. అన్నదమ్ములు బావలు అవనిపతులు
పిన్న పెద్దల నావార్ల వేరు, అనుచు
అస్త్ర శస్త్రాల గూల్చుటా అవని ద్రెళ్ల
మరలనౌగాదె అని యనుమాట మరచి

క. ఆడుట లేదవయవములు
కూడం, నా రాదు బుద్ధి, కోవిద తనువుల్
వీడం జేయుట పాపము
యేడున్నను అవదె ధర్మ మేర్పడ జేయన్

క. ఆవేదను డగుచు నతడు
బావా! తగదిదియ నాకు బంధుల దునుమన్
నీవేమన్నను కాదన
నావారల నింతమంది నవనికి రాల్చన్

తే. నిలుప లేకుంటి అలజడిన్ నిజము మనసు
కదుప లేకుంటి కాల్జేత్లు కలవరమ్ము
పొడమి మేనెల్ల పొక్కనై పులక లెగయ
యేమి చేతును మాధవా! యేమనందు

గీ. కార్యకారణ సర్వజ్ఞ కామితార్థ
యెట్లు చంపుదు ధనువెత్తి యింత మంద్ని
ఆర్తి రేకెత్త తనువునం అరయుమయ్య
ధర్మ సంస్థాపనోద్ధర్ణ దాయువగుదు

అనుటయు కృష్ణుండు

క. అవక జనమ్ముల ద్రుంచుట
అవనీ పాలనకు ధర్మ మగుటయ కాదే
భువి పెద్దల అవినీతుల
అవనీ జన సౌఖ్య పరత ఆయుధమంటిన్

అనుటయు అర్జునుండు కృష్ణునితో

తే. అసుర జనముల ద్రుంచకే అవనినేల
కాదుధర్మమ్ము అందువా? కావమమ్ము
వేరు మార్గమ్ము లేదంద్వ విభవ మొప్ప
ధర్మ పాలన పరతంత్ర ధార్మికుండ

అనుటయు కృష్ణుండప్పుడు అర్జునునితో బావా! వినుము

తే. ధర్మబద్ధులు కాకున్న ధరణి ప్రాలు
ధర్మమడుగంటి పాపమ్మె ధర్మమనుట
నియతి లేకను జనములు నీతిదప్ప
సృష్టిధర్మాలు ఒడగూర్ప స్రష్ఠకగునె?

తే. ధర్మ బద్ధుడ బుద్ధుడా! ధర్మ జాన్జు
కౌరవాదులు దుర్నయుల్ కావరాన
దుర్మదాంధులు దెలియుమా దు:ఖభాజ్న
అంతకంతకు మితిమీరనగుట కనుమ

ఉ. ఆలము జేయ కాదనుచు అన్నియు దెల్పిన నీవయే యిటుల్
మేలము కాదుగా పలుక మేదిని ధర్మము గూలనేయుటో
బేలవు కాకుమా యిటుల పేలవ మాటలు పాడియే యనిం
జాలము చేయగానవుదు జంకది పుట్టునె నీమనంబునన్

క. మనమున దలపుమ నన్నుం
అనిజేయుము ధర్మమేర్చి అన్నల తోడై
మనుజాధిపా పాండుతనయ
జనితోద్ధతి చెలగుమయ్య జాహ్నవి సుతుతోన్

క. అనినంతనె అర్జునుడిదె
వినుమని ఆ కృష్ణుతోడ వినయుం డగుచున్
వనజాక్షా! తాత గురుల
అనిదేల్చుట నాదువశమె ఆహవయుక్తుల్

తే. ఆత్మకెనయైన వారల నవని గూల్చి
రుధిర మన్నమ్ము దినుటది రోషమగునె?
బిచ్చమెత్తుకు దిననైన యిచ్చగింతు
విడువదగు గాదె సమరమ్ము వెఱ్ఱి నవక

తే. రాజ్యలోభమ్ము తనదైన భోజ్య మనుచు
యెంచువారల ద్రుంచుట యెంచనవుచు
తానుగూడను జంపనై తనదువార్ల
పాపపంకమ్ము కాదొకో పరమ పురుష!

క. జయమది దైవాధీనము
నయవిదులౌ శూరు తోడ నాయని బోరన్
నియతమ్మొ కార్యమగునె
జయతుడనం చెల్లవేళ్ల జరుగుచు రావన్

తే. మంచి చెడుగుల దెలియనామదిని యిపుడు
మోహవారాశి దేల్యాడు యోడఫక్కి
ముందువెన్కల దూగాడ్చు మొనసియుండ
నిశ్చయింప వెసద్ధర్మ నియతపాల

క. అనుచుం వేడెను కృష్ణుని
అని జేయుటొ మానుకొనుటొ అభిమత సిద్ధిం
వినిపింపుమ నడిపింపువ
అనిదెల్పెను సంజయుండు ఆ కురునృపుతోన్

----

2 భగవద్గీత - సాంఖ్య యోగము

శ్రీకృష్ణభగవానుడు :

తే. సాంఖ్యమన యిది తెలియుమా సమతబుది
ఏదినిత్య మనిత్యమ్మొ యెరుగుటదియ
ఆత్మదేహాత్మ భావమ్ము లరయనగుత
సత్యధర్మజ్ఞు వౌదువో శాంతచిత్త

తే. ఆత్మ దేహారి సంపర్క మదియెసృష్టి
ప్రాణరూపాన వెలుగొందు ప్రజ్ఞయగుచు
కామ్య కర్మల నెగడొంది కర్తభోక్త
అగుచు నిండియు అన్నింట అంటి అంట్క

తే. పుట్టు గిట్టుల పరిధిగా పొసగి జగతి
జీవ జన్మ పరంపరా భావ గతుల
ఆత్మపరమాత్మ యొకటౌచు అఖిలలోక
ఆది ఆనందమయు చేరుటదియ ముక్తి

తే. నాది నేనను భావమ్ము నరుడ! వీడు
జన్మ జన్మల వలయాన చచ్చి పుట్చు
ముందువెన్కలబంధాలుమొనయుచుండ
యెవ్వడేగతిపొందునోయెరుగమయ్య

తే. ఆత్మతత్త్వజ్ఞు డన్నింట అధికుడగును
తగులు విషయేంద్ర్య లోలతం తగులు కొనడు
సమత నొందును సుఖ దు:ఖ శాంతచిత్త
పరమపదమును చేకొను.పార్ధ! వినుము

తే. నాది యనునది లేకుండ నడచు కొనుము
సత్వదాంతుడు శాంతుండు సత్యసంధు
దేహ మాలంహనారూఢ దీప్తి గొనుచు
ఆత్మ విదుడైన సర్వజ్ఞు డద్వితీయ్డు

తే. చెడ్డ చేయదాత్మెప్పుడు చెడదు తాను
మూడులోకాల యేడైన ముదముగూరు
భావ భవ భావ భరితమ్ము భవ్య దివ్య
ఆత్మ సంస్థతి పాత్రమ్ము అమర మదియ

తే. ఆవిరవ్వదు అగ్నిచే ఆహుతవదు
గాలి దూలింప దాక్షాన దేలి పోదు
మట్టి గలియదు చివకదు ఎట్టిగతుల
సత్య సంపన్నమౌ యాత్మ సర్వ జగతి

తే. కామ్య కర్మల దేల్యాడ కలుష మవదు
ఉచ్ఛ నీచము లొకటిగా నుత్సహించు
పాప పుణ్యాల పాల్గాదు పతనమవదు
ఆత్మ యొక్కటె దీప్తమ్ము అగుట దెలియుతా

తే. చచ్చి బ్రతికెడు వార్లకై జనదు వగవ
వగపు మాలిక బ్రతుకుమా ప్రాజ్ఞ వగుచు
శాశ్వతమ్మని తలతువో సర్వ జగతి
అంత మొందుచు నుండదో? అభవు నందు

తే. భవము నిత్యమ్ము కాదను భావయుక్తి
దేహి దేహాభి మాన్గాక దివ్య మహిమ
యెరిగి ధర్మార్థ కృత్యాల యేకతొంద
ముక్తి దొరకొను పరమాత్మ సక్తు వగుచు

తే. ఆత్మ దేహాన వెలుగొంద నగుటదేహి
అహము రేకెత్త అజ్ఞాని యగుచు నుండు
అహమువీడిన జీవాత్మ అభిమతార్థ
సిద్ధి నొందును పరమాత్మ బుద్ధి దనరి

తే. ఎల్ల జీవుల నుందునే నెట్టి గతుల
ముందు వెన్కల యెప్పుడు మోదమలర

చచ్చునది దేహ మాత్మకు చావు లేదు
ఆత్మ తత్వజ్ఞ తెలియుమా! అర్జునాఖ్య!

తే. చావు పుట్టుక లెరుగక సమత లేక
అన్ని తామంచు భ్రమయరో అవని జనులు
తనువు నిత్యమ్ము గానెంచి తమ్ము దామె
మోసగించుకు జీవింత్రు మోహవశులు

తే. ఆత్మ కడ్డమ్ము లేదెందు అందు నిందు
సర్వ వ్యాపన శీలియా నిర్వి కారి
సత్య ధర్మాల నెలవౌచు సంచరించు
త్రిగుణముల కతీతమ్మునై దిశల వెలుగు

తే. ఆత్మ కెనయైన దిదియన అవదు జగతి
ఆత్మ విదులైన వారలే అద్వితీయ్లు
ఆత్మ నెరుగుట అద్వైత సిద్ధి కాదె?
ఆత్మ పరమాత్మ దెలియుమా అర్జునుండ

తే. రూప రస గుణ రాహిత్య రూఢ మగుచు
లింగ బేధమ్ము లేకుండ సంగతించు
చీల్చి చెండాడ నౌ గాదు చిద్విలాసి
పంచ భూతాలవాలమై పట్టు బడదు

తే. కలుష ధర్మువు గాకుమా గడగు మాజి
క్రూర కర్ములు పుట్కతో కౌరవాద్లు
ఆత్మ మిత్రులు అందువా? అర్జు న్వినుము
లక్కయింటను గాల్పరో నిక్కమరయు

తే. చెడును దేహము ఆత్మెప్డు చెడదు.పార్థ!
జీర్ణ వస్త్రమ్ము భాత్వీడు జీవి తనువు
ఆత్మ నిత్యమ్ము సత్యమ్ము ననుట దెలియు
పుట్టు గిట్టులు సహజమ్ము పుడమి జీవ్కి

తే. దేహధారిత ఆత్మలు దినదినమ్ము
ప్రాణరూపాత్మ సుఖదు:ఖ ప్రాప్తులగుచు
ఆత్మ తత్త్వజ్ఞు లగుదురు అనుభవాన
సత్య కర్మిష్ఠు లగుచును సత్వ నిష్ఠ

తే. ద్వైత భావమ్ము వీడు మద్వైత సిద్ధ
విషయ విశ్లేష్ణ వౌదువో విమల యశుడ
చంచ లాత్మవు కాకుమా చెనటి వౌచు
ధర్మమాజిని నిల్పు, లే, ధర్మమేర్చి

తే. ధీర చిత్తుడ నాయంచు తేజరిల్లు
విజయు వౌదువు నేనుండ విముఖతేల?
గొనుము గాండీవ ధన్వది కోవిదుండ
అవమి రాజ్యమ్ము పాలింప అన్నకిడుమ

తే. దండ నార్హుల దండింప దలపవేల?
మంచి పల్కిన కాదను మర్మ బుధ్లు
దురిత దుర్యోధనాదుల దునుమ లెమ్ము
చిత్తభ్రమణమ్ము వీడియున్ చింతమాను

క. కుల ధర్మము పాటింపుమ
తులువల యమధర్మ పురికి దూలగజేయన్
చలమెంతన పట్టు ధనువు
నిలునిలు నీ అరదమెక్కి నెగడుము ఆజిన్

క. కర్తృ భ్రాంతియ వీడుమ
వర్తింపుమ కర్మ యోగ పావన మదితో
ఆర్తింజెందకు మనమున
నర్తింపుమా ధనువు బట్టి నా యనురక్తిన్

క. భయభీతుడ వంచుజనులు
దయనీయత బోకమున్నె తలపడు మాజిన్

రయమున అరదమ్మెక్కుమ
నయవిదుడవు కమ్ము లెమ్ము నమ్మిక తోడన్

తే. ఆత్మ బోధన గావిస్తి అర్జు న నీకు
కార్య సాధకు వౌదువో కార్య మేర్చి
ఖలుల ద్రుంచను కౌరవా కలిత జనుల
పాప పుణ్యాల దలతువో? బరత ముఖ్య

తే. ఆశ పడకుండ నీపని అవధరించు
ఫలము దానంత్న రాదొకో? పార్ధ వినుము
ధర్మ మార్గానువర్తికి ధరణి జయము
పాప కర్మకు తగినట్టి ఫలము గూరు

క. ధృతినెంచుమ మంచి చెడుగు
మతిమంతుడ మాననీయ మహనీయ గుణా
స్థితుడవు కమ్మా ఆజికి
అతి వీరా! ముందు కురుకు ఆయుధ మంటిన్

క. మతి మంతుడ ధీం కులుడ
అతులిత ధృఢచిత్తు వగుచు అస్త్రాలంటిన్
రతి రమ్యత ముందుకురుక
నుతియింపుమ చక్రినాత్మ నుత్సాహతతోన్

క. వెరువక జంకక మనమున
తిరమతివై ధీరచిత్త తిరుగకు మరలన్
పరుగిడు ముందుకు పనిగా
స్థిరువౌచుం ప్రజ్ఞదనరి చింతిల కెందున్

క. గురికొని ప్రాజ్ఞుడు మనమున
గురునానతి కార్య సిద్ధి కొర్కై నిలచున్
వరవీర్యం డప్రతిహత
కరచాలన దుస్సహుండ కార్ముక మంటిన్

తే. సర్వసముడౌచు సుఖ దు:ఖ సముడునౌచు
కష్ట సుఖముల నొక్కలా కదలనౌచు
నాది నీదను భావమ్ము నవల ద్రోయు
వాడె, పో స్థిత ప్రజ్ఞుడై వరలు జగతి

తే. ఇంద్రియాపేక్ష లేకుండ యిష్టయిష్ట
నీతి సద్ధర్మ పాలనా నియత బుద్ధి
పారమార్థిక చింతనం బరగు వాడు
ఆత్మ దర్శను డైనవాడతడె యోగి

తే. మంచి మదినెంచి మసలనౌ మనుజు డిలను
ధర్మ సంస్థాపనోద్ధర్ణ తత్వ బుద్ధి
ఆత్మ తృప్తిన సద్ధర్మ మాచరించు
పాప పుణ్యాలు నిన్నంట్వు భరత ముఖ్య

(సప్తపద) దిసలు వెలుగొంద దిరుగాడు దీప్తుండు హరికీర్త్న దివ్య మౌని
నొసలు చిట్లించి కనుమూస్కు నోర్దెరువ కున్నట్టి నియతు కంటె
మసలు నెవ్వడు సమబుద్ధి మనోజ్ఞా హంకార మమత వీడ
అసలు సిసలైన మనుజుండు ఆతడే తెలియుమా ఆత్మ యోగి

(గమనిక : పై విధ చంధస్సు(సప్తపద) ఇదివరకెక్కడను కానబడదు. ఇందు ప్రతి పాదమున వరుసగా 7 పదములలో 3, 5, 5, 5, 5, 3, 3 మాత్రలుండు పద ములుండును. 29 లఘువులు గల 7 మాటలుండును. ! 4 6 మాటల మొదటి అక్షరములకు యతి. ప్రాస కలదు.)

తే. వీడు నెవ్వడు కోర్కులు విజయుడగుచు
కామ్య కలుషిత ఫలముల కర్మలందు
ఆత్మ పరదైవ భావాల అలరు మదిని
నిర్మలానందమయ యోగి నిక్కమరయ

తే.　విషయ యింద్రియ సుఖముల విముఖుడగుచు
పారమార్ధిక చింతనంబరగు వాడు
బుద్ధి జాడ్యమ్ము విడనైన బద్ధజీవి
వాడె పో జ్ఞాని ప్రాజ్ఞుండు బడయు ముక్తి

తే.　కామ క్రోధాది లోభాల కాంక్ష వీడి
సమత బుద్ధిన చెరియించు సత్య నిష్ఠ
సాదు వాదన పరుడైన సత్వదాంతు
డతడె ప్రాజ్ఞుండు నిజమైన ఆత్మయోగి

వ.　సామాన్య జనులు అజ్ఞానమనే చీకటి రాత్రు లందు నిద్రింతురు. యోగులు, తపోధనులు, మునులు, సంయములు మాత్రము అట్టి అజ్ఞానమనే చీకటి రాత్రులందు నిద్రింపక జాగరూకులై జ్ఞాననిష్ఠులై మేల్కొని యుందురు. అనగా యోగసంయములు మొదలగు జ్ఞాన యోగులు రాత్రులందు నిద్రింపక పరాత్పర సంవిధాన జ్ఞాననిష్ఠ యందు స్థితులై యుందురు. యోగికి నిద్ర రాదు–లేదు. బ్రహ్మ నిష్ఠ యందే ఆతని నిద్ర,యోగము. కావున పార్థా! నీవును అట్టి జ్ఞాననిష్ఠ యందు మునిగియుండు యోగివి కమ్ము.

----

3 భగవద్గీత – కర్మ యోగము

శ్రీకృష్ణభగవానునువాచ :

తే. కర్మ లందున విముఖుండు గాడు ప్రజ్ఞ
కర్మ బాహ్యుడు గాడెప్డు కర్మయోగి
కర్మ తనదైన కార్యమ్ము గడగ నైన
నిర్మలాత్ముండె నిజమైన కర్మ యోగి

తే. ఆత్మ జ్ఞానము కావలె అవని జనికి
మనసు సందిగ్ధ పడుటది మాయ యగును
సత్య ధర్మము లెరుగుటే సాంఖ్య మనుడు
ప్రాణకర్మలు విడగాదు ప్రాణికిలను

తే. కర్మ జ్ఞాన వైరాగ్యముల్ కడకు యొకటె
భక్తి యోగము తోడ నవ్యక్త గతుల
అంతరాంతర తత్వమ్ము లవగతమ్ము
లగుచు నుండును తెలియుమా ఆత్మయందు

తే. కామ్య కర్మల వశులౌద్రు కలిని జనులు
ఆత్మ తత్వమ్ము క్రమగతి అలవరించ
నవుట పరిణితమౌ్మ విధి నాయనంచు
మెట్టు మెట్టుగ పైకెక్కి నట్టు లగును

తే. కర్మ యనువర్తన జ్ఞానమ్ము నిర్మలమ్ము
నిర్మలంబైన నియతుండు నీతుడగును
నీతి నిర్మల జ్ఞానమ్మె నిజము భక్తి
భక్తి దనరిన జ్ఞానమ్ము ముక్తి గూర్చు

ఆ. ఆశ గొనక కర్మ లాచరించుటె గాని
ఫలము నందు హక్కు పార్థ గాదు
ఫలము గోరుసేత పరమార్ధ మగునయా
పండు చెట్ల కగునె? ఫలము గోర

చ. అమలిన చిత్త శోధనము ఆత్మ విచారము గల్గినట్టి యా
విమల యశో నియుక్త మగు వీర విశాలత విజ్ఞతెంతయున్
శమదమ శక్తి సక్తతయు శాస్త్ర వివేకము లక్ష్య సిద్ధియున్
సుమతికి గావలెం వినుము సుస్థిర ప్రజ్ఞయు కర్మ యోగికిన్

క. వశమై యుండును యెవనికి
అశనేంద్రియ మనసు బుద్ధి ఆత్మకు తోడై
వశ వర్తన కాలోచిత
కుశలుండగు కర్మ యోగి కోవిదు డనగన్

క. రాగము ద్వేషము లేకం
సాగించును జీవ యాత్ర సాహసు డెంతన్
మ్రోగించును జేగంటలు
బాగోగుల కర్మ యోగి భాసురు డగుచున్

క. పరమేశుడె సర్వంబని
విరహిత మతి ఫలము లందు వీరోచితుడై
నిరహం కార్యం డగుచో
కురు వీరా కర్మ యోగ కోవిదు డతడే

క. సముడన్నిట భోగ కలిత
కమనీయుడు కర్మ యోగి కరణీయములన్
మమయను బుద్ధింజను విను
రమియించును పరమునందు రాజిత గుణుడై

తే. ఫలము గోరని మదితోడ పరగ నగుట
పారమార్థిక చింతనం బరగుటాది
కర్మ మార్గము దెలియనౌ కర్మ యోగి
జ్ఞానమార్గము సరియ విజ్ఞాన ఖనికి

తే. నిజము నిష్కాము డన్నింట నియతుడగుచు
జ్ఞానమార్గము ద్రొక్కి సుజ్ఞానియగుచు

ఆత్మ పరమాత్మ తత్వమ్ము లరయనౌచు
మోక్ష మార్గాన పయనించు యోగియౌచు

తే. కర్మ బాహ్యం డకర్ముండు కాడుజ్ఞాని
కర్మ జేయుచు నిజేశ్ఛ నకామ్యుడౌచు
నిర్మలానంద విభవుండు కర్మ యోగి
సిద్ధ యోగీశ్వరుండౌచు సిద్ధినొందు

తే. విను మకర్మకు తావేది విశ్వ మందు
పుట్టు తోడుత భక్షించు పుడమి గాలి
ప్రాణ కర్మమె కడదాక ప్రాణి కగును
కా నకర్ముడు కాడ్జీవి కనుము నిజము

తే. పుట్టు వొదవును కర్మాన పుడమినందు
కర్మలేకుండ యే ప్రాణి గడగ నవదు
కామ్య కలితపు మనసదే కర్మ కాది
కోర్కె మనసున ప్రాజ్ఞుండు కోరడెపుడు

తే. యజ్ఞ కర్మల జేయుటే ప్రజ్ఞ యగును
వేద విహితమ్ము యజ్ఞమ్ము విధి కృతమ్ము
కామ్య కర్మల జన్మమ్ము కలుష మగును
కలుష మవ్వడు సద్ధర్మ కర్మ యోగి

తే. యజ్ఞయాగాల సమతుష్ఠులగుచు సురలు
మనుజులోకాల దనియింత్రు మాటమాత్ర
అన్న మాయువు ఆరోగ్య మన్ని యిచ్చి
జగతి జీవింప కడదాక చరము లేక

తే. కర్మ యనునది అనుదిన కర్మగాదు
ధర్మ మార్గాను వర్తన్న యే కర్మ వినుము
నిర్మలమ్మగు మనసుతో కర్మ జేయు
కర్మ యోగికి మోక్షమ్మె కలుగుటదియ

వ.	ప్రాజ్ఞులైన వారు చేయు పనులనే సామాన్యులు ఆదరించి ఆచరింతురు. జనకాదులు తమ కార్యాచరణము వలననే ఆత్మ సాక్షాత్కారము నొందిరి.
జనకాదులు తమ కార్యాచరణము వలననే ఆత్మ సాక్షాత్కారము నొందిరి.
అందరకును ఆదర్శ ప్రాయముగా నుండునట్లుగా సంచరించుచున్నాను. లేకున్న లోకులను పాడు చేసినవాడనగుదు. సామాన్యులు కార్యాచరణు లగునట్లు ప్రాజ్ఞులు నిరపేక్షనీయ ఫలకర్మల నాచరించు చుందురు. కార్య ములు ప్రకృతి సిద్ధముగా జరుగు చుండును. అహంభావి తనను వానికి కర్తగా ఆరోపించు కొనుచుండును.కాని ప్రాజ్ఞులైన వారు ఆ పనులను పరమాత్మ తమచే చేయించుచున్నాడనిపల్కుదురు. కాన పార్ధా! నీవు ధర్మా ధర్మ విచారము మాని యుద్ధ సన్నద్ధుడవగుము. ఏ నరులు అసూయ లేకుండ శ్రద్ధాళువులై తమ తమ కర్తవ్యముల నిర్వర్తింతురో వారు కర్మ విముక్తులును, కర్మాతీతులును అనిపించనగు. నన్నుపహసించు వారును స్వకార్యములందనాసక్తులును మూఢాత్ములై చెడుదురు.ఈనాటి వర్తనవిత్తులే రేపటి జన్మములకు బీజములగును. కాన పురుషుడకార్యుండై చెడరాదు. స్వధర్మమన్ని వేళలా ఆచరణీయము. అభిలషనీయము. ఆదర్శ నీయమునగు. పరధర్మము దు:ఖ హేతువు కాగలదు. కాన అర్జునా! కార్యోన్ముఖుండవు కమ్ము.

వ.	రజోగుణము వలన కామము, దాని వలన క్రోధము దాని వలన ద్వేషము, ఈర్ష్య మున్నగునవి ఉత్పన్నములగు. కామము జ్ఞానమును కప్పి వేయును. మనమున కలంచును. బాధించును. అన్ని గుణములకును మనసు, బుద్ధి ఆమూలములు. మంచిని చెడుగును గూడ చేయించును. కావున మంచి బుద్ధిని అలవర్చుకొనుము. ధర్మాచరణుడవు కమ్ము.లెమ్ము. శరీరము కంటె ఇంద్రియములు, వాని కంటె బుద్ధి, దాని కంటె ఆత్మ మిన్నయని తెలియుము. జ్ఞాని శ్రేష్ఠుడగును.

----

4 భగవద్గీత – జ్ఞాన యోగము

శ్రీకృష్ణభగవానునువాచ :

తే. జ్ఞాన యోగము దీన్ని విజ్ఞాన పరత
గరపి నాన్దొల్లి మార్తాండ కర్మ సాక్షిక
ఆత డెరిగించె మనువు నకతని నుండి
తనయు లిక్ష్వాకు లెరిగిరి ధర్మ విదులు

తే. గ్రాహ్య గుహ్యమ్ము సామాన్య కలిత యుక్తి
అనుసరింపక తరువాతి అహితకర్ల్మ
తెలియ రాకుండె లోకమ్ము తెలివిదప్పి
మరుగు పడనాయె అర్జునా! మరలనీకు

తే. వినగ దెల్పుచు నున్నాను వినుము దీన్ని
జ్ఞానవంతువు ఔదు విజ్ఞాన సరళి
ఇహ పరమ్ములు సాధించు యీప్సితార్ధ
మంచికాలమ్ము రానాయె మహిజనాళి

అర్జునుడు :

తే. మనసు కొచ్చిన సందేహమదియ వినుము
నిన్న మొన్నన బుట్టిన నీవదెట్లు
యుగయుగాలకు మున్నుగా యినుకుగరుప
పొసగనౌగాదు నామది పుడమిమాధ్వ!

శ్రీకృష్ణపరమాత్మ :

క. అనుటయు కృష్ణుండప్పుడు
వినుమిటు పార్ధా! జనియెను వింతగు జన్మల్
మునుగా మనలకు యెన్నో
కననేరవు కాల వశత కర్మాంతరతన్

తే. సర్వ సర్వాత్మ కుండనే సర్వ మేను
అవని బుట్టుదు ధర్మార్ధ మవసరాల

కామ్య కర్ముల మనసెర్గి ఘనుడ నగుచు
ముప్పు దప్పింప ముదము గూర్ప

క. నన్నెరిగిన దివ్యాత్ముల
మన్నించక విడువ, దివ్య మంగళ కరమౌ
మన్నియమ కామ్య కలితుల
నన్నంటెడు జ్ఞాన సిద్ధి నయ కోవిదులన్

తే. ఎవ్వ రేరీతి నన్గొల్తు రిలను పార్థ!
వారి కోర్కులు మన్నింతు వారి వారి
మాట మనసుల నెరుగుచు మరువనెపుడు
అన్యమెరుగని మనసుతో అవనిజనుల

క. నాలుగు వర్ణమ్ములనే
వీలుగ గుణ కర్మ వర్తన్న విభజన జేస్తిన్
మేలెంచుచు జీవుల గతి
ఆలించుమ, కర్త గాను ఆత్ముడ నగుటన్

క. కర్మాతీతుడ తెలియుమ
కర్మలు నన్నంట బోవు కర్తను గాన్నే
కర్మోపాసన వర్తన
నిర్మల తేజో విభుండ నియతోద్ధరణన్

క. మనమున అకామ్య కలితత
మునుజేసిరి కర్మలెల్ల మోక్షార్థులు నా
యనుసరణీయలు వారలు
జనుమా వారడుగుజాడ్ల జాగృత పరతన్

క. కర్మా కర్మ వికర్మలు
నిర్మల మగు మదికి గాక నేరదు తెలియన్
కర్మ విధికృత, మకర్మ వి
కర్మలు సలుపంగ రాదు కర్మజ్ఞుడిలన్

క.	కర్మా కర్మములెరుగక
కర్మలు ఒనగూర్చు వాడె ఘనుడై వెలు గా
కర్మణ్యుడె యోగ పరుడు
నిర్మలమౌ మాననీయు డెరుగుము వానిన్

తే.	బాహ్యకర్మల కెడమౌచు పాటుపడకె
ఆత్మ యందున బ్రహ్మమ్ము నరయ నైన
యత డకర్ముండు కాజాల డాత్మయోగి
కర్మ కర్మల నొకటిగా కాంచు నతడు

తే.	పాప రహితండు తామౌని పరమపురుష
ఆత్మ జ్ఞానియు పరమార్ధ మభిమతార్ధ
కామ్య కలితుండు సుజ్ఞాని కాల వశత
శేష జీవన జీవుండు సిద్ధ యోగి

తే.	కామ్య తృష్ణలు లేనట్టి ఘన యశుండు
నిశ్చలానంద సమ బుద్ధి నిర్వికారి
ఆత్మ దర్శన యోగీంద్రు డతడె సుమ్మ
విధి విధానుడు తత్వజ్ఞ వీర పురుష

తే.	కలదు లేదను భావమ్ము కాంచనవక
ఉన్నదానితో సంతృప్తి నొందు నతడు
జ్ఞాని సమతుల్య విపుల విజ్ఞాన బుద్ధి
అద్వితీయుడు కానుండు అన్నియెడల

తే.	జ్ఞాన పురుషులు భక్తి విజ్ఞాన మయులు
ఆత్మ ద్రష్ఠలు సుస్థితు లాత్మ యందు
పాపదగ్ధులు పరమార్ధ భరిత శక్తు
యోగ యోగ్యులు మోక్షైక భోగ యశులు

తే.	నిగ్ర హానుగ్ర్హ సందీప్త నిర్వి కార్లు
పారమార్ధిక చింతనం బరగు వారు

ముక్తి కాములు తమదైన మోక్ష సిద్ధి
అన్య మెరుగని సద్ధర్మ ఆత్మ మయులు

తే. ప్రాణ కర్మయె కర్మగా బరగ నగుచు
యింద్రియార్థము లెవ్వియు నెరుగ నవక
ఆత్మ సంయమ్న యోగులు అమలయుక్తి
పారవశ్యులు పరమాత్మ భరిత భక్తి

తే. ఊర్ధ్వ ఉచ్ఛ్వాస నిశ్వాస యూప్రిగతుల
వెన్ను దండమ్ము నందున వెనుక ముంద్కు
ప్రాణయామన క్రియలను బరగ నగుట
యోగ మార్గమ్ము అనంత యోగ మహిమ

క. యజ్ఞము లనేక ముల్వను
ము, జ్ఞాన భక్తికము, బ్రహ్మ, మోక్షైక్య మనన్
అజ్ఞానులు వస్తు విషయ
యజ్ఞము లొనరింత్రు శుద్ధ యజ్ఞము లనగాన్

తే. జ్ఞాను లాహుతి జేతురు ఆత్మయందు
కామక్రోధ మోహముల నకామ్య గతుల
యింద్ర్యి విషయాల సక్తత యింత లేక
నిగ్రహింతురు మనముల నియత వృత్తి

తే. తపము అధ్యైన మాదిగా దానరతుల
జ్ఞాన సముపార్జ్న గావింత్రు జ్ఞాన నిధులు
స్వార్ధ మిసుమంతయుం లేక సమత బుద్ధి
నియమితాశనులగుచును నిష్ఠ దనరి

తే. భక్తి పూజించి దైవాల భుక్త శేష
ముల ననుభవింత్రు ప్రాసాదము గను జనులు
ఆత్మ జ్ఞానైక విజ్ఞాను లాప్తి తోడ
యిహము నెంచని వారౌచు నిష్ట పరత

తే. సంగ రహితుండ నిస్వార్ధ సద్గుణుండ
జ్ఞాన మార్గుండ అణచు మజ్ఞాన శిఖల
విహిత కర్మజ్ఞ ధర్మాజి విజయు వౌచు
సిద్ధ హస్తుడ పరమేష్ఠి చిద్వి లాస

తే. విడువు మజ్ఞాన వీచిక విజయ లెమ్ము
కమ్ము కర్తవ్య నిర్వహ్ణ కార్ముఖుండ
పట్టు గాండీవ ధన్వది పాణియందు
పాశుపతముకు పాల్జేయు పాప కురుల

తే. ధర్మ యుద్ధము యజ్ఞమ్ము నిర్మలురడ
ధర్మమెల్లెడ జయమొం దధర్మ మణగు
వీర విజయుడ గడగుమా విక్ర మించి
కర్మ యోగివి అర్జునా! నిర్మలాత్మ

తే. జ్ఞాన మార్గాన నడచు విజ్ఞాన మయుకు
లేదపజయమ్మను నదిలలేదు వినుము
ధనువు పట్టుము లేలెమ్ము ధర్మ బుద్ధి
విజయు వౌటది నిక్కమ్ము విముఖతేల?

తే. తనదు చేతల కర్మల తాత్ము ్యడౌట
ఫలము లొందను యే కోర్కె బడయ నవక
ధర్మ మెంచుచు కార్యాల తరల నగుటె
కర్మ సన్యాస మందురు ధర్మ విదులు

వ. జనకుడు మొదలైన వారు కార్యాచరణ కర్మ యోగులుగా ఆత్మ సాక్షాత్కారమొందిరి. పండితులొౌన గూర్చు కార్యములనే పామరులు చేయనెంతురు. కావున పార్థా! ధర్మ కార్య కార్యజ్ఞుడ నగుట. ఆదర్శనీయ ముగా నాపని నేచేయకున్న లోకములకు ముప్పు చేసిన వాడనగుదును. సామాన్యులు తమ నిత్య నైమిత్తిక కార్యములొౌడ గూర్చు కొనునట్లు ప్రాజ్ఞులు వివేకులు నిరపేక్షనీయ ఫల కార్యములాచరింతురు. కావున పార్థా! ఈ జ్ఞానమార్గము ననుసరించుట నీ ధర్మము.

5 భగవద్గీత – కర్మ సన్యాస యోగము

శ్రీకృష్ణభగవానునువాచ :

తే. కార్య కరణమె కర్మమ్ము కనుము పార్ధ
కామ్య కరణమె తగులమ్ము ఖర్మ, జీవి
పుట్టు గిట్టువు లన్నియు పొసగ నౌచు
సృష్టి కాదియు మూలమ్ము స్రష్ఠ పనిగ

తే. కర్మ కార్యము లొక్కటే కర్త వేరు
వేరువేరుగ దెల్పనా వీలు గాదు(లేదు)
కర్త కర్తవ్య ధర్మమే కార్య ఫలము
కర్మ వశుడౌచు జీవుండు గడగ నౌట

తే. ధర్మకార్యాలు జేయుచు ధరణి జనులు
ఇహ పరమ్ములు సాధింపనిచ్ఛగింత్రు
కర్మ బాహ్యుడు సన్యాసి కార్య గతుల
కర్మ సన్యాసమనునది కాదు. లేదు

తే. కర్మ యోగమె నిష్కామ కర్మయైన
కర్మ సన్యాసమై యొప్పు నిర్మలాత్మ
కర్మ బద్ధుడు జీవుండు కర్మలందు
కార్య కరణము జీవుల కర్మమిలను

క. తనపర బేధము యెంచక
మననగు జ్ఞానైక్య సిద్ధి మహనీయు డిలన్
తను కర్మల సన్యాసియు
గను మోక్షము ముక్తి పథము కార్యాచరణన్

క. పనులన్నియు జేయనగుచు
తనుగాదని చేయునతడు తాత్మ్యండగుచున్
మనమున యెవ్వడుదలచో
వినుమాతడె కర్మ సన్య౹౹ విమలాత్ముండున్

తే. దురిత మంటదు నిస్వార్ధపరత వాన్కి
పాపమైనను, మదిలోన పారమార్ధ
చింత్నముని గుంటకర్తవ్య భరణుడగుట
కర్మ సన్యాసమదియెగాకనుము పార్ధ

తే. కరణుడగుచునుయింద్రియ కార్యకలిత
నిత్య నైమిత కృత్యాలనియతుడగుట
సృష్ఠి ధర్మాల కనుగుణ సత్వ బుద్ధి
కర్మ సన్యాసమదియెర్గు కామితార్ధ

తే. మనసు కామ్యమ్ము యైనను మమతవీడి
సర్వ క్రియాత్మకుండగ్చు గడగ నైన
అదియు కర్మ సన్యాస మనుచు దెలియు
నైష్టికాత్ముడు సద్ధర్మ నైష్టికుండు

తే. కలత జెందదు కార్యజ్ఞ కలితుడగుచు
పారమార్ధిక చింతనన్ బరగుయోగి
ఆత్మ తత్వజ్ఞు డైయుండు అన్ని యెడల
అతడె కర్మ సన్యాసియ ఆత్మవిదుడ

తే. ఆత్మ జిజ్ఞాస భాసనుండన్నియింట
పరమునెంచును సద్ధర్మ పరత నడచు
జ్ఞానతైలము దేల్యాడ్విజ్ఞాన జలధి
అంటి అంటక సన్యాసి యాత్మ వోలె

తే. ఆత్మవహ్నుల పాపాలు ఆహుతగును
అగ్ని కార్చిచ్చు దగ్ధమౌ అడవులట్లు
బాహ్యవిషయాభిరతిలేని పండితుండు
బ్రహ్మ జిజ్ఞాసకర్మణ్య బ్రాహ్మణుండు

తే. జ్ఞానజలధుల కొట్కొవజ్ఞాన పటలి
ఆత్మ వెలుగొందు అజ్ఞాన మంతరించ

కర్మ సన్యాసి సముడు తా కర్మలందు
కర్మ సన్యాసి అన్నింట ఘనుడు పార్థ

తే. ఆత్మ జ్ఞానైక విజ్ఞానులాప్తి తోడ
ఇహము నెంచక పరమందె యిష్టరతుల
సర్వ సంగత పరిజిత్య సమయబుది
కర్మ సన్యాస మదియెగా కనుము పార్థ

సీ. తను బుద్ధి మనసేంద్ర్యి కార్య కారణుడౌ చ
కామ్యుండు ధర్మజ్ఞ కాడు కర్మి
ధర్మ ధార్మిక బుద్ధి ధర్మార్థ కార్యుండు
కార్య కారణుడైన కాడు కర్మి
సత్య దాంతుండౌచు సద్విధ కర్మణ్య
కార్య కలితుండైన కాడు కర్మి
ఆపదోద్ధరణైక అనృత వాక్యాలు
ధర్మ సమ్మతమైన తప్పుదాట్లు

తే. కాదధర్మము తనదైన కలిత కర్మ
సత్య ధర్మములంచున శాంత దృష్టి
మాటలాడక కూర్చున్న మౌనియటుల
కర్మసన్యాస మననిదే కనుము పార్థ

తే. పాపపుణ్యాలమయమైనప్రక్కృతందు
మంచిచెడుగులవిషయమ్ముమాటమరచి
సత్య ధర్మజ్ఞు డైనట్టి సాధు శీలి
కర్మ సన్యాసి విషయజ్ఞ కనుము మదిని

తే. బాహ్య సుఖ దుఃఖ సమశీలి బ్రహ్మచారి
ఆత్మసౌందర్య వీక్ష్ణైక అంతరాత్మ
కార్య సాధన పరుడైన కర్మ యోగి
కర్మ సన్యాసులన జెల్లు ఘనుడ పార్థ

తే.	ఆత్మదృష్టిన బరగుచుం అన్నియెడల
ఇహ పరమ్ముల రెండింట యిష్టలేక
కార్య కరణీయ ఫలసిద్ధి కనక నుండు
అతడెకర్మ సన్యాసియై అవతరించు

తే.	ఆత్మయందున స్థిరమతియైన వాడు
ముక్కు మూసుకు కూర్చున్న మోక్షగతుల
అన్యమెరుగక చరియించు ఆత్మదృష్టి
అతడెసన్యాసియై యొప్పు అన్నియెడల

తే.	కామ్య కలితుడు కానట్టి కర్మ యోగి
ఆత్మ గుణ కర్మ వర్తనా అభిళసుండు
విధికి వశ వర్త్న నుండైన వీత కర్మి
కర్మ సన్యాసియై యుండు కనుము పార్థ

తే.	దేహ బుద్ధేంద్ర్యి కర్మలం ధీరుడగుచు
ధర్మ తత్పర మతియైన ధార్మికుండు
ఆత్మ సంస్థవ మాన్యుడై అహము వీడ
కర్మసన్యాసి యనుటొప్పు నిర్మలాత్మ

----

6 భగవద్గీత – ఆత్మ సంయమ యోగము

శ్రీకృష్ణభగవానుడు :

తే. ఆత్మసంయమయోగుడైఅఖిలమందు
యించుకంతయుబాహ్యమ్మునెరుగనవక
ఆత్మకర్మయె కర్మగా అభిళషించు
నతడె ఆత్మ సంయమ యోగి అగును పార్ధ

తే. వాయు భక్షక నాగేంద్రు వరుస మదిని
అన్న పానాదులందున ఆశ విడచి
ఆత్మయోగము నెవ్వడుఅభ్యసించు
అతడె ఆత్మసంయమ యోగిఅనగవలయు

తే. ఆత్మె సత్యము నిత్యమ్ము నంచు యెవడు
నిష్ఠ దనరుచు తనదైన నిత్య కర్మ
లాచరించుచు నుండునో అతడె పార్ధ
ఆత్మ సంయమ యోగినా అనగబరగు

తే. అన్ని యాత్మలు తనదైన ఆత్మ వోలె
సర్వసముడౌచు నెవ్వడు సమతనెంచొ
అతడె నిజమైన ఆనందమనుభవించు
నతడె ఆత్మసంయమయోగి ఔనుపార్ధ

క. క్రమ గతి యోగాభ్యాసను
డమలిన మది కాంక్ష తోడ ఆత్మోన్నతుడౌ
'మమ' యనుసంయమ నుండదె
సమధికయోగుండు దెలియుసంభవయోగా

తే. ఆత్మసంయమ కాకుండఎవడు యోగి
కర్మ ధ్యాన వైరాగ్యముల్ గడచి ఆత్మ
సమత గూరిన తదుపరి సంయమాత్మ
యోగి గానెర్గుమాతని యోగ మార్గ

తే. అవయావలకు మించిన దాత్మవినుము
ఆత్మ జ్ఞాతనితెలియుమా అవయవాల
అవయవవసర సంస్ఫూర్ణ మాత్మనెరుగు
ఆత్మ సంయమయోగియేఅసలుయోగి

తే. ఆత్మ దెలియని దేదియు అవదు లేదు
ఆత్మె పరమాత్మ దేహానఅమరియుండు
ఆత్మగతుడైన వాడెపో అసలు యోగి
అవయవాత్మల నిస్సంగు డాత్మ యోగి

తే. కర్మ సన్యాసి గాకుండ కాదు యోగి
సర్వ సంగ్పరిత్యాగియే సంయమాత్మ
ఆత్మ సంయమ్న యోగితా అధికుడెన్న
వాడె యోగాత్మ సద్ధర్మ బ్రహ్మచారి

తే. ఆత్మ సరిపెట్టు కోన్గాదు అన్ని యెడల
ఆత్మ సరిపెట్టు కోగలదన్నియెడల
అన్నియెడల యిమడనౌ ఆత్మ సముడు
అట్టి వాడెపో సంయమనాత్మ యోగి

తే. ప్రకృతిగతుడైన పరమాత్మ ప్రబలుడగుట
ఆత్మ ధర్మాభిరతుడౌచు అలరుజగతి
దేహధారుండు జీవాత్మ యిహపరాల
ఆత్మ సంయోగనుండుగా అనుభవించు

తే. ఐన,సంగతుం డ్గాడాత్మ ఐహికాల
పరమ మందునె పరమాత్మ భావమగుట
ధర్మ రక్షణ పరతయే తనదు పనిగ
అవతరించును సద్ధర్మ అభ్యుదార్థి

తే. సర్వ కార్యాల తనదైన సత్వ దృష్టి
అంటి అంటడు సన్యాసి అగుట కతన

మోక్షబంధమ్మొ తనదు ఆమోద మగుట
ఆత్మసంయమనుండు తానాత్మయోగి

తే. ఇహపరాలకు తనదైన యిష్ట గతుల
కార్య పరతెంతొ వర్తించు కర్మయోగి
కామ్యకర్మల కెడమౌచు కర్తకాడు
అదియె ఆత్మ సంయమమౌచు అలరుజగతి

తే. ఆత్మ బుద్ధి బద్ధుండైన ఆత్మ యోగి
అన్ని వేళల సమ తుల్యుడన్ని యెడల
పాపపుణ్యాలఊస్మదిబరగనవడు
సంయమాత్ముండు దాంతుండుసమతయోగి

క. ఆకలి దప్పిక లెరుగక
సాకల్యము ఆత్మ యందె సమకూరుననిన్
యేకొంచెము విముఖుడవని
యేకాత్మ్నా సంయయోగి యెరుగుము వానిన్

తే. ఆత్మయందునమనమునఅన్నిట,అవ
యవములందునఅభవునేయనుచుదలచు
ఊపిరందున భావాన ఊహ యందు
అన్య మెరుగని సంయమే ఆత్మ యోగి

క. మనసెవ్వని వశమగునో
తనకంచును భ్రాంతి గొనక తాత్ముండగునో
కనుబొమల మధ్య యెవ్వడు
తన దృష్టిని నిల్పు నాత్మ దర్శనుడగుటన్

తే. ఆత్మసంయమనుండె తానాత్మయోగి
అవయవమ్ములు మనసదిఅగుటయొకటి
ఆత్మ నెరుగుచు ధ్యానించు అవసరాల
రాగ ద్వేషాలు యెరుగని రాజ యోగి

తే.	ఆత్మ భావాన నడయాడు నతడె యోగి
ఆత్మయోగులు చేయుటే, అనరుపైకి
సమత గూరిన తనదైన సత్వ దృష్టి
ఆత్మయందున సంభవ మగుట గాంచు

తే.	రాగభోగుడు తనదైన యోగమహిమ
యాగ యజనాది సత్కర్మ లాచరించు
యోగసంయమనాత్ముండు రాగికాడు
ఆత్మ సంయమ్న యోగిగాఅతనినెరుగు

క.	తన ఆత్మన దలచు పనులు
ఒనగూడును జనులకెల్ల ఒప్పిద మగుటన్
మనసాత్మలు ఒక్కటగుట
వనములలోనున్న గాని భయమది లేకన్

తే.	సునిశితాత్మాను భూతుండె శుద్ధ యోగి
సుస్థిరమతుడన్నింటను శుద్ధ సత్వ
శాంతచిత్తుండె సద్భక్త సంయముండు
భావబంధుర పరమాత్మ పాపహరుడు

క.	ఆదరమున అవయవముల
స్వాధీన మొనర్చు కున్న సాధకుడెలమిన్
బాదొందక యోగ గతుల
సాధించును మోక్షకామి సద్గురు కృప తోన్

ఆ.	ఆత్మయోగి ఘనుడు అనుచునా దెలియుమా
తపసి జ్ఞాన బుద్ధి తత్వ యుక్తి
ఆత్మయోగి వగుము అర్జునా ఘనయోగ
నాదు మాట వినుము నన్ను నమ్మి

----

7 భగవద్గీత – విజ్ఞాన యోగము

వ. జ్ఞాన మనగా ప్రాపంచిక విషయక జ్ఞానము. మానవుని జ్ఞానము పరిస్థితుల రీత్యా ఒకప్పుడు సరియైనది కావచ్చును లేదా కాకపోనూ వచ్చును. అట్లు మానవుని జ్ఞానము లోపభూయిష్ట మైనప్పుడు సుస్థిత విజ్ఞాన మయము కానప్పుడు సుస్థితాత్మ జ్ఞానైక యోగుల నుండి లేదా యోగ్యులైన వారినుండి పొందునదియు పొంద వలసినదియును యేదో? అదే విజ్ఞాన యోగము.

శ్రీకృష్ణభగవానుడు :

క. వినుమర్జున నిస్సంశయ
అనుభవ పరిపూర్ణ యోగ మాశ్రితువౌచున్
మనమది సడలక నన్నే
కనుగొను విజ్ఞాన యోగ కరణీయములన్

క. అంతర్గత అజ్ఞానము
అంతయు మటుమాయమగుచు ఆత్మోన్నతువై
యెంతయు విజ్ఞానివగుచు
సంతసమాత్మైక తత్వ సద్గుణు వౌదో!

క. నన్నెరిగిన నా బోధల
ఉన్నతులౌ వారు కోటి కొక్కరె సుమ్మా
నన్నెరుగరు కర్మ వశులు
కన్నెదుటనె కాన నైన కరణీయములన్

తే. ఆటపాటల సంకీర్త నాత్ములగుచు
నోటిమాటగ నన్దల్చు కోటి కోట్లు
అన్య మనసది లేకుండ అవధరించి
సిద్ధి నొందెడు వారలు కొద్దిమందె

తే. భూతపంచ్కమనోహంకార బుద్ధికలసి
యేర్పడు ప్రకృతి నాయొక్క నేర్పుకలన

పుడమి స్థావర జంగ మపుంస స్త్రీగ
సత్వ రాజస తామస సముదముగను

క. స్త్రీ పురుష రెండు గుణములె
యీా ప్రకృతికి కారణమ్ము యెంగిలి పడుటన్
ఆపదలకు మూలమగుట
యేపాపము అంట నవను యెరుగుము పార్థా!

క. సకలము నేనేయౌదును
సకలము నాయందెయుండు సమ్మదమౌచున్
సకలాభర భరిత మగుచు
అకలంకుడ ఆత్మ మయుడ అపరాకృతునై

క. రసమయ పౌరుష గుణముల
అసమాన్యత ఆత్మ బంధ మన్నిట నేనే
రసలోలత కలసి మెలసి
పసజూపుచు వెల్గు చుందు పరవశునగుచున్

క. గుణదోష భాషభూషణ
మణియుతమౌ దార రంధ్ర మహనీయతయున్
రణమయ రాక్షస రక్షణ
కనుగుణ సహ సంవిధాన మగుదును నేనే

క. బలదోర్బల దుర్బల గుణ
అలసాధిక్యతలె కాక ఔదున్నేనీ
జల భూ ఆకస మగ్నుల
అల వాయువు లందునున్న అద్భుత శక్తుల్

క. వినుమీ మనో వికారము
అనుగుణ ఆత్మైక పరత అన్నియు నౌచున్
జనులందరి మనమందున
తనియగ నేనణగి మణగి ధన్యత గూర్తున్

క.	మాయామయ ప్రకృతి యిది
మాయామోహనులు జగతి మానవులంతా
మాయాతీతుడ నాకా
మాయయె లోబడియునుం డుమాధవు కరుణన్

క.	త్రిగుణాన్విత నా మాయది
వగపించును మోహకలిత భాసుర యశులన్
వగపొందరు శరణాగతు
లగువారలు మాయగతుల అనుభవ వేద్యా!

చ.	యెరుగను లేరు మూఢ జను లెంతటి వారలు దుష్కృ తాత్ములై
పొర బడు చుందు రెంతయును పోకిరి పోకడ జీవితేశ్ఛులై
తిరమగు బుద్ధి లేక మది తెంపరు లౌచును మంద భాగ్యతన్
మరుగున ఉండు టేమరియు మర్మము మాయయు గప్పి యుండుటన్

చ.	యెరుగుదు రాప్తులున్ మరియు యేతరులౌచును దైవమార్గణుల్
యెరుగుదు రాత్మ లందు నను యెప్పుడు బాయక నుండు వారలున్
తరు గని జిజ్ఞ సాగరులు ధన్యత రాత్ములు ధర్మ వేత్తలుం
మరువగ లేరు నా వినికి మంచినె పొందుదు రెల్ల వేళలన్

క.	నన్నే దలచుచు వినుచును
అన్నీ నేనే యనియెడు ఆత్మోన్నతులన్
మన్నింతును నాలావున
యెన్నడు మది వీడ నౌదె యెక్కుడు వారిన్

క.	ఎన్నో జన్మల ఫలముగ
నన్నెరి గెడు జీవు లిపుడు నయ విదులందున్
మన్నింపం దగెడు జనులు
తన్నెరిగిన కొదిమందె ధన్యాత్ము లనన్

క.	పర దేవతలం గొల్చుచు
వరముల బొందంగ నౌద్రు పరహిత కాముల్

భరమౌగా మది కోర్కెలు
తిరుగాడుచు మరల మరల తిరమతికాకన్

క. యెవరేమతి గొల్తురొ వా
ర్నవగత మతి తోడ బ్రోతు అయ్యెయ్యెడలన్
అవహిత కాముల గూడను
భవనాఢ్యుల సమత బ్రోతు బంధువురీతిన్

క. స్థిరమతులు కాక అల్పు రె
వరేగతి వినుపను వినుచువహ్వోయనుచున్
అర కొర బుద్ధిన దనరుచు
దురి తాత్ములు కాక నుంద్రు దూరత లేకన్

క. మాయా మోహనులౌచును
మాయా తీతుండ నాదు మాయల జిక్కిన్
మాయాత్మన బద్ధు లగుచు
మాయజ్ఞత యెరుగ నవరు మర్మజ్ఞులిలన్

తే. సర్వసంస్థిత కాలజ్ఞ సర్వ విదుడ
ముందు వెన్కల నన్నంటి యుండుజగతి
యెరుగనేరరు నన్వార్లయెరుగుదేను
మూడుకాలాల జనులతోఆడుకొందు

తే. రాగ విద్వేష మోహాల రహి వెలుంగ
పార మార్థులు కానేర్క ప్రాణి కోటి
ఇంగిత జ్ఞాన మెరుగక యిహపరాల
దు:ఖ భాజనా విద్విజ్ఞ దురితులౌట

తే. పూర్వ కర్మల మంచినే పొసగనౌచు
పాప రహితులు సుజ్ఞాన పారమార్థ
ధర్మతత్పర సౌహార్ద్ర తత్వ విదులు
నాదు సేవల తరియింత్రు నమ్ము పార్థ!

క. నన్నే సర్వం బనుచును
మన్నియతులు మోక్ష పరత మసలెడు వారిన్
యెన్నడు వీడను పార్థా!
మున్నెరుగుచు వారి చొప్పు మోదిత హృదునై

క. భూతాది యజ్ఞ దైవత
చేతో మోదమ్ము దనర చెలగెడు నన్నున్
అంతిమ కాలా న్నైనను
సుంతయు నన్నెరుగు వారు చేర్దురు నన్నున్

----

8 భగవద్గీత – అక్షర పరబ్రహ్మ యోగము

వ. అక్షర మనగా క్షరము కానిది. సత్యమైనది. నిత్యమైనది.పరబ్రహ్మము. ఆ పరబ్రహ్మమును గూర్చి తెల్పునది కావున యిది అక్షర పరబ్రహ్మ యోగము.

అర్జునుడు :

క. ఎరిగింపవె పరబ్రహ్మము
హరి హర అధ్యాత్మ విద్య అధి భూతైవ్యమ్
మరి యది యజ్ఞుండెవ్వడు
పురుషోత్తమ అంత్యగతుల పూర్ణంబెరుగన్

శ్రీకృష్ణ పురుషోత్తముడు :

క్షరం భూత్వా అక్షరం పురుషోత్తమం. అధిదైవతం దేహ ధారిణ: యజ్ఞ రూపణమ్.

క. నాశన మగునది భూతము
నాశము జెందదుపురుషుడు నా యజ్ఞుడు నా
ఈశ్వర బ్రహ్మము ఒకడే
విశ్వస నీయా దెలియుమ విజయోత్సాహా

క. దేహాంతర గతులందున
ఆహా నన్నెవడు తనదు ఆంతర్యమునన్
బాహ్యేంద్రియ కర్మ గతుల
దేహ్యాను వాడ్నన్ను జేరు దివ్యండగుచున్

క. యద్భావము మది నెంచునొ
తద్భవము ప్రాప్తమవుచు తాత్మ్యండగుటన్
ఉద్భవ ధర్మము జీవుల
అద్భుతమీ తెరగు నాదు అద్భుత లీలన్

క. కావున నన్వను మర్జున
నీవని ధర్మార్థ విదిత నేర్పరి వౌచున్

సావృత ధన్వుండ వగుము
యెవేవో దలప నవక యేకత నాతోన్

క. యెవ డనిశ మనితర మతియై
భవనాశన పరత నన్నె పరహిత బుద్ధిన్
అవధరణుండగునొ అతడు
భవనాశన విజయుడగుచు పొంగులువారున్

మ. అవసా న్కాలము నందునం మనుజు డవ్యక్తాత్ము తేజో మయున్
భవనా నాశన కార్య కారణుడ సద్భక్తిం మమే కమ్ము న
న్నవ లోకించుచు భ్రూకుటిం దెరచి అత్యల్పాణువు బ్రహ్మమ్మునన్
ఎవడాలోకన యోగియై బరగు వాడెవ్వండొ వీక్షించు నన్

మ. వినిపింతు న్మది అక్షరాభ్యుదయు కుంభ్నీ భూత చేతస్కునిన్
కనిపింపం మది జేతు జాజ్వలిత సత్కారాధ్యు సర్వాత్మకున్
తనియెం జేతును కోవిదాత్మకుల వేదాంతార్థ భావజ్ఞునిన్
మనసై యువ్విళు లూర జేతనగ ఆత్మానంద మెంతేనియున్

తే. ఆదిదైవమ్ము సర్వ కార్యాధ్యు డతడె
పరమ పూరుష శాస్త్రైక భక్తి భావ్న
సూక్ష్మ పర్వత పర్యంత చూపరుండు
ఆత్మజ్ఞానైక పరతత్వ అంతరాత్మ

వ. వేదవేదంగనా పారంగతులు రాగ రహితులు. జితేంద్రియులు. ఆత్మైక యోగి పుంగవులు. శాస్త్రజ్ఞాన విజ్ఞాన ఖనులు. భక్తి భావన పర తంత్ర ముక్తి యుక్తులు. ముముక్షువులు. తపోధనులు. దేని నైనను (పరమాణువునైనను) పరబ్రహ్మముగా గ్రహించి ఉపాసించు చున్నారో అదియే అక్షరము. అక్షర పరబ్రహ్మయోగము.

క. ఓమి త్యేకాక్షర పర
బ్రహ్మముగా నుశ్ఛరింప బడు చున్నదియో

తన్మంత్రము పరమ పదము
సమ్మానిత మోక్ష మంత్ర సర్వం బనుటే

క. అను నిత్యము నన్నెవ్వడు
అనన్య చింతనుడు నౌచు ఆరాధించో
వినుమతడు నాకుభక్తుడు
అనుమానములేదు వాన్కి అగుదును నేనున్

క. మరుజన్మము లేదాతని
దురితము లన్నియును బాయు దుర్విధి తొలగున్
జరమరణము లేని సుఖత
తిర మొందిన వాడు నగుత దివ్యాత్ముని లోన్

క. పునరావృత లోకములీ
కనబడు బ్రహ్మాండ మంత కావున పార్థా!
నను గలసిన వారల కిక
జననము మరి లేకనుండు జగతుల నేడన్

క. కలికృత త్రేతా ద్వాపర
ములు కలసి మహా యుగమని మునుగా వినమే
అల నా వేయి యుగమ్ములు
కలసిన యది బ్రహ్మపగటి కాలము గణనన్

క. అంతే కాలము రాతిరి
సంతసము నిద్ర గూరు సంభవ ఘటనన్
అంతము లేనిది కాలము
ఇంతింతని జెప్ప తరమె ఈశ్వరుకైనన్

క. ముప్పది రోజులు ఒక నెల
చెప్పరె పండ్రెండు నెలలు చేర్వత్సరమౌ
అప్పుడు యిప్పుడు యెప్పుడు
చొప్పడు యీ కాలగణన సూర్యునిగమనన్

క. త్రిశత షష్టి దినముల
నిశ పవళులు ఒక్క యేడు నిక్కంబరయన్
కుశలము నిమిషపు కాలము
వశవర్తన గణన మిట్లు భరతా దెలియన్

క. వ్యక్తా వ్యక్త సమస్తము
సక్తత జనియించు నణగు సంభవు లీలన్
ముక్తిం దొరకొను వారలు
సక్తులు నా మీద భక్తి సంస్థవనీయుల్

క. అవిరామ జన్మ కోర్కులు
భువిజన పాశములు కాన బుద్ధిని గనుమా
సవినయత నను వినుము
భవ నాశుడ వగుదు లెమ్ము పార్థా! అనికిన్

క. నా విని నను గను వారల
కావగ నేనుంటి జగతి కావగ నిన్నున్
బావా సుమతీ చెలగుము
నావారని వీడు ఆశ నడువుము అనికిన్

క. అక్షర యోధాగ్రేసర
శిక్షింపు మధర్మ పరుల శిరములు ద్రుంచిన్
రక్షింపుము ధర్మా నుజ
పక్షీంద్రు ననంత శక్తి భావన పరతన్

వ. భాసమాన భాస్కర తేజోవంతమైన పగటి వెల్గు జ్ఞానము. శుక్ల పక్షము. ఉత్తరాయణము. అమృత మయ చల్లని చంద్రు చీకటి వెన్నెల వెల్గు లజ్ఞానము.జ్ఞానాజ్ఞాన విదో పార్థా! అక్షర యోగాభ్యాసా! లెమ్ము లెమ్ము. (స్వ)ధర్మబద్ధుడవు కమ్ము. బ్రహ్మో పాసకుడవు కమ్ము. ధర్మో పాసా! అధర్మమునంతము గావింపుము. ధర్మోద్ధరణా! ఇంద్ర నందనా!

---

9 భగవద్గీత – రాజవిద్యా రాజగుహ్య యోగము

వ. రాజ వాచికము ఉన్నతిని ఉచ్చను ఔన్నతిని ప్రతిపాదించునది. గుహ్య పదము రహస్యము, గోప్యమును తెల్పును. మరియు చొర బడుటకు కష్ట మైనది గాను ఒక్కొకచో చీకటి, అజ్ఞానము అను భావములను గూడ సూచించుట కలదు. ఈ అధ్యాయము పైన దెల్పినట్లు అతి పవిత్రమును రహస్యమును మరియు అత్యంత గోప్యమగు విషయ విజ్ఞానమును కల్గిం చునది కావున దీనినీ పేర సూచించుట సమంజసము.

అర్జునుడు శ్రీకృష్ణునితో పల్కినట్లు :

క. ఉన్నతమైనది గోప్యము
ముున్నుగ సూచించినట్లు ముదమలరారన్
సన్నుతుడా పరమాత్ముడు
ఉన్నతమగు రాజవిద్య ఒప్పిదమగుటన్

క. వివరింప బూనినాడిల
ఎవరికి వినిపింప రానిదిట్టిది నాకున్
భవబంధాల్ బాయునటుల
కవనాఢ్యుడు కావ్యకలిత ఘనతరయశుడా

భగవానువాచ :

క. ఎరుగరు అజ్ఞాన జనులు
మరుగున యుండంగ కనగ మనసులలో నే
స్థిరమతి సత్య పరాక్రము
లెరుగం దగు సత్య నిష్ఠ లెయ్యె యెడలన్

క. జగ మంతయు నాలోనే
అగుపడి అగు పడక నుండు అవ్యక్త గతిన్
నిగమాగమ శాస్త్రవిదితు
నగుదును సూక్ష్మాతి సూక్ష్మ నంతయు నిండిన్

క. జగతికి ఆధారుడనై
తగు విధముల నడుపుచుందు తత్పరమతినై

అగపడుచున్ తమాత్మల
తగువార్లన్ అంటియుందు ధార్మికతెంచిన్

క. ప్రాణమునై జీవజగతి
భ్రూణమునకు తల్లి గతిని భూజగ జనముల్
ప్రాణ ప్రదమై నాలో
ప్రాణాకాశ గమన గతి పరుగిడుచుండున్

క. కాలవిధి జగతి జనముల
వీలుగ సృజియింతు మరల వివిధము నాలో
పాలించను ఆలించుచు
కాలోచిత జీవ కోటి కర్మల కొలదిన్

క. మాయావహ జీవులు తమ
కాయపు కర్మానుసరణి కరణీయులునై
నాయను రీతుల మెలగుచు
ఆయువులున్నంత దనుక అభిమతబుద్ధుల్

క. ఇది యంతయు నాలోనే
మది మంతత జరుగుచుండు మనసౌ సాక్షీ
విదితుండనంత మాత్రమె
కదియను నేనెందు వారి కర్మల లోనన్

క. అధ్వర్యంబున జరుగును
విధ్వంసము ప్రళయ కాల విధి కృత కర్మల్
ఉద్విగ్నుడ కాను కర్మల
సద్విధి సువిశాల గతుల సర్వము నాచేన్

క. నా మానవతా రూపము
సామాన్యావ్గతము కాదు సద్గుణ మతులై
సమ్మూఢత వీడు దనుక
నా మహిమ మెరుంగ వశమె నమ్మిక లేకన్

తే. నన్నెరుంగని గర్వాంధ నయవిదూర్లు
అక్షయంబగు యిడుమల పక్షులవరె
అన్యమెరుగని పుణ్యాత్ములాత్మవిదులు
ధన్యులౌచును తరియింత్రు తత్వమెరిగి

తే. సతత చింతన దృఢ భక్తి సక్త చిత్త
పార వశ్యులు మహనీయ భావనీయ
నన్నెగొల్తురు మదియందు నన్నె నమ్మి
ముక్తిరక్తులు తరియింత్రు మోదమంది

తే. జ్ఞాన యోగులు యజ్ఞులజ్ఞాత మునులు
దైవ చింతన ఆత్మ నద్వైత తత్వ
భక్తి భావన పరతంత్ర భావ యుక్త
శుద్ధ సత్వులు నను జేర్రు కొద్ది మంది

తే. అగ్నిసాక్షిగ జేయునా అన్నిపనులు
క్రతువు హెూమము యజ్ఞము కామ్యకలిత
పితరుయాగముమంత్రమువిహితకర్మ
లన్నియును జేరుమనాయందెఅర్హ విధుల

క. మూలము నేనే జగతికి
పాలన పాలితుడ నౌచు పరిపరి గతులన్
కాలోచిత కామ్య కలిత
లీలా విధి కర్త భోక్త లిహ పర యుక్తిన్

క. ఇనుతేజము ఋతు ధర్మము
జనన మరణ కాల విధుల జగదోద్ధరణన్
అనవరతము పాటు పడుచు
పనులన్నియు జేయనౌదు పరహితబుద్ధిన్

క. వేదము యజ్ఞము సోమము
ఆదరతం జేయు వారి అభిమత సిద్ధిన్

కాదనక దీర్చు వాడను
వాదెందుకు భక్తుల యెడ పరమాత్ముడనై

సీ. భవ సంచితమ్మయి భువి గూరు రాగాల
మనుగడ సాగించ మసలనౌచు
ఫల సిద్ధి గతులందు పయనించి మనుజుండు
తనువులు వీడుచున్ తమక యుక్తి
చేసిన పుణ్యాల చేకొను భోగాలు
స్వర్గాది లోకాల సఫల మౌగ
మరలంగ వచ్చునీ మనుజుండు యీ భువి
తను కామ చేష్ఠితా తపన వలన

తే. ముక్తిమాటయె మరవనై రక్తి రతుల
మరలి వచ్చుచు బోవుచు మహికి దివికి
జన్మజన్మల దూగాడు జగతి యందె
కామ తాపసి మనుజుండు గనడు ముక్తి

క. ఏయే దేవుళ్లకునై
సేయందగు పూజ లేర్కి చేరును నాకే
నా యందే వారు కలరు
పాయక ననుగొలువు మయ్య భారతపుత్రా

వ. నా యందే మనసున్న వారును నా యందే భక్తి భావనులునై నన్నే ధ్యానించి పూజించు వారును నన్నే చేరు కోగలరు. ఫల పుష్ప పత్రతో యములతో నైనను లేదా మరి యే చిన్న యితర పదార్థము వలననైనను భక్తి తత్పరులై నాకొసంగిన వారి భక్తిని గ్రహించి అనుగ్రహించగలను.

క. భక్తిని గొలిచెడు వారిని
రక్త్యనురక్తుల గొలుచెడు రాజిత గుణులన్
సక్తా సక్తుల నెరుగుచు
ముక్తి నొసంగెదను గాక మోదితునౌచున్

క.　　నన్నే కనుచును వినుచును
నన్నే మరకుండు వార్ల నయ విధి కరులన్
అన్నీ నాకై జేసెడు
మన్ని యతుల గాతు బ్రోతు మహనీయ గుణా!

క.　　రాగ ద్వేషము లొరయను
భాగవతుల కెల్ల వేళ్ల బాగొనరింతున్
ఓగైనను బాగైనను
సాగింపను జీవ యాత్ర సకలము గూర్తున్

క.　　ముక్తికి మార్గము భక్తియ
యుక్తమ్ములు పాప పుణ్య యోగాద్గుణముల్
సక్తత ధర్మార్థ విధి
ప్రాక్తన సత్కృతము జీవి పరమార్ధమ్ముల్

----

10 భగవద్గీత – విభూతి యోగము

వ. భగవానుని ఐశ్వర్య మహిమాతిశయ విస్తార రూప గుణ
సాదృశతలను దెల్పునది కావున యిది విభూతియోగ మనబరగు.

భగవానువాచ :

క. అరిసూదన భరతోదయ
మరిమరిగా వినుము నాదుమహిమలు జగతిన్
తరియింతువు నను గొల్వను
దురితాపహరుండ జనుల దోషముబాయన్

సీ. ఎరుగరెవ్వరు నాదు యేతదుద్భవ కీర్తి
దేవ లోకజ్ఞులా దేవ ఋషులు
పుట్టు పూర్వోత్తరా పురుషోత్తముం నన్ను
కార్య కారణ యజ్ఞ కలితు ననుచు
మనసేంద్రియా కర్మ మానవతా లోక్న
గుణ దోష పరివర్త్న గోప్యునంచు
నిగ్రహానుగ్రహా నియతుండ నేనంచు
ఎందరెందరు నన్ను యెరుగ నౌదు

తే. ఆది మూలము సృష్టికి నాద్యు నగుట
యెవ్వరెరుగునొ వార్బాధ నివ్వటిల్లు
భక్తిభావన మతులు నాభక్తి గొల్వ
పాపరాహిత్యులౌచును పరము బొంద్రు

సీ. మనుజ జాతోద్భవా మనుగడ మూల్కంద
మహనీయ భక్తులు మహిత గుణులు
సంకల్ప సిద్ధులు సర్వార్ధ సద్భావ
వేదాంత విజ్ఞాన వేద్యులరయ
మనువులు ఋషులును మానవాభ్యుదయులు
మానస పుత్రులా మహిత విష్ణు

ఆత్మ జిజ్ఞాసులు అఖిలమ్ము నెరుగుచు
పరమాత్మ చింతనా భావనులును

తే. గోత్ర నామాభిజ్ఞులునునై గురుతగాంచి
సమసమాహిత సద్భక్త సాధులనగ
ఆత్మయోగులు వైభవ అమరవినుత
అసమ తేజోనిధులు యెంతొఆత్మవిభులు

తే. నాదు విభూతు లెరిగిన సాదులెల్ల
నిరుపమానులు యోగులు నీతిమంతు్లు
సమతబుద్ధులు నాదైన సములుగారె
సంశయమ్మది మదివీడు సమరయోధ

తే. జగతి కారణ కాలమ్ము జనుడనేనె
మూలమాధార పురుషుండమోహకలిత
కాలవిదులెల్ల నడయాడు కర్మ గతుల
ఆది మధ్యాంత రాహిత్యఅభవు నేన

తే. నాదు తత్పర మతులౌచు నాదు భక్తి
జ్ఞాన బుద్ధులు సంప్రీతి జ్ఞాన పరత
మామ కాత్మన విజ్ఞాన మనుజ విభులు
ధర్మ తత్పరులౌచునా దరికి రారె

అర్జునోవాచ : కేశవా!

క. దేవోత్తమ దేవ ఋషులు
భావించిన రీతి నీవు పావన పురుషా
కావో ఆద్యంత రహిత
సావనతం దెల్పు నీదు సద్విధ రీతుల్

నారాయణా :

తే. ఎరుగనేరరు నిన్నెవ్వరెరుగ గలరు
పరమపూరుష శ్రీకృష్ణ పాపరహిత

పరమసత్యము నీమాట బాగుబాగు
వినుపు నీదైనచిద్రూప విలసనమ్ము

మాధవా :

తే. నీవు సృష్టికి మూలమ్ము నిర్వికార
కర్త భర్తవు భోక్తవు గరుడ గమన
నాదు సర్వ జగన్నాథ నాగశయన
అన్యులెరుగుట సాధ్యమే అభవనిన్ను

గోవిందా :

తే. నీద్విభూతులు దెల్పవే నిఖిలలోక
భవ్యరూపమ్ము లెవ్వియో భవము నందు
తెలియకరుణించు ప్రాభవ దీప్తిమమ్ము
అందునిన్గన్చు ధ్యానింతు మభవవిభవ

హరే :

తే. ఎంత విన్నను కానైన యింక వినగ
తనివి తీరక నుండ్నీదు తత్వ బుద్ధి
తవవిభూతులుమహిమలుతలపనౌచు
మనము ఉవ్విళులూరునోమాధవుండ

మధుసూదనోవాచ : అర్జునా అరిసూదనా!

తే. విశ్వ విఖ్యాత్విభూతులు వేనవేలు
ముఖ్యమౌ కొన్నివచియింతు ముద్దుకుఖ్ఖి
మదిని నిల్పుము నీదైన మహిత బుది
ఆచరింతువు కానగు అమలవినుత

తే. ప్రకృతియంతయుంమన్మనోభావ జనిత
ఇమిడియుందునుఅన్నింటఇందునెందు
ప్రత్యగాత్మను ప్రాణైక నిత్య జీవ్న
ముందు వెన్కల కాలాల నెందునైన

తే. ఆదివిష్ణును సూర్యుండ అక్షయుండ
మరిమహిమరీచిని చంద్రుండమన్మధుండ

సామ వేదుడ ఇంద్రుండ సమ్యగాత్మ
జీవ చైతన్యమై వెల్గు జీవ్న నేన

తే. రుద్ర శంకర యక్షుబేరుండ నేను
మేరు పర్వత్బృహస్పతి ఓం ప్రణవుడ
బృగ్విమాలయ యజ్ఞమ్ము పార్ధ నేన
రావి నారద చిత్రధ రమ్య భవుడ

తే. అశ్వ ముశ్చైశ్ర వైరావ్త అధిప రాజ
వజ్ర మాయుధ కామ్ధేన్వు వృక్ష కల్ప
నాగనంతుండ అర్యమనామ్కయముడ
అసుర ప్రహ్లాద నరసింహపక్షిగరుడ

తే. వాయువేగన రామ్బాణ వారిమొసలి
దివిజగంగను నేనయో తిరమువినుమ
పైన దెల్పిన వన్ని నే న్పొర్వ యశుడ
జీవ ఉత్పత్తి స్థితి లయ చేత నుండ

తే. సత్య వాదన ప్రియుడనే సత్య గాన
అక్ష్ర ఆకార మహనీయ అక్షయుండ
సమసమాసాలద్వంద్వము సముడనేను
బ్రహ్మమునునేనుఈశ్వరబ్రహ్మమేను

తే. జననమరణములునేనయోజనుడవినుము
స్త్రీల కీర్తియు ఓర్పునుకాలగతుల
ధారణాత్మన ధైర్యమ్ము తాత్వి కమ్ము
అన్ని నేనుగా దెలియుమా అర్జునాఖ్య

తే. సామగాయత్రీ మార్గిరసర్వమేను
జూదవ్యాపారనిపుణుండసూద్న జయము
వృష్ఠి కులోద్భు వాస్దేవ సృష్ఠి కర్త
విమల సద్వస్తు లన్నియు విష్ణు వేను

తే.	కవులఆచార్య శుక్రుండ ఘనయశుండ
పాండవార్జున మునివేదవ్యాసునేన
దండనా విధి యముడనా ధర్మమేను
మౌనసుజ్ఞాన నీతిజ్ఞ మార్య వినుము

తే.	ఇమిడియున్నది నాలోనె ఇదియనంత
సృష్టిజంగమ స్థావర సముదయమ్ము
నిర్మ లైశ్వర్య వంతునే నిఖిల జగము
నాదు ఆత్మ స్వరూపాన అణగిమణగు

----

11 భగవద్గీత – విశ్వరూప సందర్శన యోగము

అర్జునోవాచ : ఓ కృష్ణా!

క. నీ వినికిన నా మదిలో
పావనమౌ నీదు మహిమ పరి పరి గతియై
తావల తేజో మయునిం
కావాలను కోర్కె యొడమె కన్నుల జూడన్

ఓ పరంధామా!

క. తొలగెను అజ్ఞా నమ్మది
కల కోర్కులు వీడె మదిని ఘనతర బుద్ధిన్
వల నొప్పెడు నీ రూపము
తెలివొందగ జూపి కరుణ దీర్చుమ నన్నున్

భగవానువాచ : పార్థా!

క. కనులం జూడుమ లౌకిక
జన సామాన్యు లకునైన జగతీ లోల్తన్
అనువుగ రుద్రాదిత్యుల
మనుజాధిప జ్ఞాన వంత మహనీయ గుణా

క. వసువుల నాశ్వినులను మరి
అసమాన చరా చరాంత్ర అవనీ జగతిన్
పసదనరిన వస్తు చయము
మిసమిస రూపముల గనుము మీరినభక్తిన్

తే. దివ్య కనులిత్తు చూడ్నాదు దివ్యమహిమ
రూపుదిద్దగ మదిలోన రూఢియౌగ
సంశయాత్మువు గాకుండ సమతబుద్ధి
సంగరోత్సాహువౌదువో సాహసుండ

సంజయోవాచ :

తే. అనుచుజూపెను. ధృతరాష్ట్ర! అర్జునునకు
విశ్వరూపము తనదైన విభవమొప్ప

కృష్ణ పరమాత్మ సమ్మోహ్న విష్ణుమాయ
జగము లెల్లను వినుతింప జగతి పర్వ

క. నానానేక ముఖమ్ముల
నానావిధ అస్త్ర హస్త నానా యుధముల్
కానౌచును కాంతి కనుల
తానౌచును విశ్వమెల్ల ధగ ధగ మెరియన్

క. వన మాలంకృత జృంభణ
కనకాంబర వస్త్ర ధార్ణి కంఠా భరణున్
తను వంతయు కాంతి కలిత
కనువిందగు రూపమొకటి కన్నుల గట్టెన్

క. దానికి సరియౌ కాంతియ
ఏనాడును చూచియుండ డేయొక్కరుడున్
భానుల సహస్ర దీప్తులు
ఆనవు ఆ దీప్త మెదుట అనుటయు కాదే

క. దానిం గనుచును అర్జున
నానావిభ్రమ మది తనునయ విదుడగుచున్
మానిత అవనతు డగుచుం
తాననె వసుదేవు సుతుతొ దయగనుమనుచున్

అర్జునోవాచ : పద్మనాభా!

ఆద్యంత రాహ్యానంతా
సద్యోగా నిర్భయ గుణ సంవిద చరణా
ఉద్యత్తేజో వైభవ
సాధ్యుడ లోకైక రక్ష సర్వేశ్వరుడా

హృషీకేశా :

సుందర బాహోర్వదనా
అందము నీ సొంతమనగ అహ్లాదుడవో

కందర్ప దర్ప భాజన
ఇందిర నీ భార్య యగు తదెయ్యెడ గానీ

పరాత్పరా :

బ్రహ్మాది దేవతలు నీ
బ్రహ్మణ్యత లెరుగ లేరు వరదాభయ యో
బ్రహ్మాండ భాండ కుక్షివి
బ్రహ్మయు నీ ఆత్మ కాదొ భవ భయ హరణా

మహాబాహూ :

క. బహు హస్తాయుధ ధరణా
బహు రూపుల తేజివౌచభయదుడ వౌదో
మహనీయ శక్తి కారణ
సహనాంబుధి దేలు కరుణ సమ్మద లీలా

విశ్వరూపా :

క. ఏమని దలతును మదిలో
ఆమని యౌ విశ్వ రూప మాద్యంతము నా
ధీమంతము వెల్లి విరియ
కామాంధత వీడె యుద్ధ కార్యోన్ముఖుడన్

అనన్యా :

క. నీ మాటయె నా మాటని
వే మారులు పల్క నౌదు వేదాంత్వరునై
హేమా హేముల మదునై
ధీమంతత పెల్లగింతు ధీరత ననిలోన్

అప్రమేయా :

క. అసురాసుర శక్తి దనరి
ఇసుమంతయు ఈసు లేక ఈశ్వర తేజో
అసహాయ సూర జృంభణ
వసుధాపతి కౌరవాజి వసుధకు రాలన్

వరదాభయా :

క.	ఉత్తేజ భరిత మానసు
ఉత్తమ వర వీర్యు నౌచు ఊహాంతరతన్
ఉత్తుత్తి మాట కాద్నా
సత్తువ జూపిస్తు నాజి సాహస మెంతన్

విశ్వరూపా :

క.	భీతావహ సదృశుండ వ
చేతను నన్జూడు కరుణ చేతో హృదివై
ఆతత ఈ రూపముడువు
భూతసముద్భూత అభయ పురుషోత్తమయో

సంజయోవాచ :

క.	అని ధృతరాష్ట్రుడు వినవై
వినిపించెను సంజయుండు విజయుని మాటల్
మనమున కృద్ధుం ద్కౌరవ
మనుజాధిపు బాధ యెరిగి మరి యిట్లనియెన్

క.	కాగల యుద్ధము సిద్ధము
ఆగదు ఈ తగవు దీర్ప అభవుడు తానై
రాగా మూగిరి పట్టన్
మూగగ కూర్చుండ నైత్వి మోహిత సుతువై

వ.	ఆదినుండియు అంతయు గమనించు చున్నాను. కనుచున్నా ! విను చున్నా ! అనాది పురుషుండైన వ్యాస భగవానుని అనుగ్రహమున ఇపుడీ అర్జునుని కారణముగా దేవాధి దేవుని విరాడ్విశ్వ రూప దర్శన భాగ్య మొందితిని. అంతయు శ్రీకృష్ణ భగవానుని లీలా విభూతియే. ఇంకను వినుము. భయ భ్రాంతుడైన పార్థుని ప్రార్థన విని తన విశ్వ రూపము ఉపనయించుకొన్న భగవానునితో అర్జునుడింకను దేవా! సర్వ వ్యాపివి. సర్వాత్మకుండవు. జగదా ధారుండవు. లయకారుండవు. దయాంతరం గుండవు. ఆపదోద్ధారకుండవు. లయాంతరంగ మనస్కువై విలయానిల యులైన అహంకార మమకార భూయిష్టులగు ఆ కౌరవ సముదాయ

యుద్ధోన్మాదు లెల్లరును వారు వీరనక యుద్ధావని భూజనిత యధా పాప కలిత జల ధారలన్నియు 'నదీనాం సాగరో గతి:' అన్నట్లు ఆనంద సాగరుడవైన నీయందు కలియ నున్నారో? మరియునుప్రళయ కాలా భూత లయ విలంబనులై శరీరమును బాయ యుద్ధ రంగమున సిద్ధమై యున్నారో? మరియును ఆరిపోవుటకు ముందు దీప కళిక లెట్లు ఆహ్లాద ముగా జ్వలించుచు వెలుంగునో అట్లు నీకరాళ దంష్ట్రముల మధ్య ఆసన్న మరణ పాప రక్తులై వీర స్వర్గ గాములుగా చిక్కుకొని యున్నారో తేట తెల్లముగా వినిచిన వాడు అర్జునుండన అప్పుడు

శ్రీకృష్ణ భగవానువాచ :

వ. ఓ అర్జునా ఆయుధమును ధరింపుము. లెమ్ము.

క. నీచే నాచే గాకను
ఏ చేతన కార్య గతుల యీాలరు వీరల్
నీచే జచ్చిన అనిలో
ప్రాచేతసు లోకమందు భద్రంకరులై

క. ఉందురు కావున చంపుము
కొందల మందకు మనమున కోవిదువౌచున్
అందర వధియింపు మనిన
వందిత చరణుండవౌదు వాసవు నంద్నా

క. నియమిత మాత్రుండ వగుము
భయమేలను నేను లేన భారత కులుడా
భయమందకు భీష్మ కృపకు
నయవిదువై లెమ్ముఅనికి నరుకుము దెగువన్

క. చచ్చిరి నాచే యెన్నడొ
నిచ్చయువై అనిన దూకు నిర్భయ వీరా
పుచ్చెలుగా దెగ నరుకుము
సచ్చరితా ఇంద్ర తేజ సమరోత్సాహా

సంజయోవాచ :

క. కనుమీ శ్రీకృష్ణ వచన
మని వినిచెను సంజయుండు ఆ కురు నృపుతో
అనిదూకుచు ముందుకురుకు
వినుమా అర్జునునిమాట ఆత్మద్యుతియున్

అర్జునోవాచ :

క. తగియున్నవి నీ మాటలు
సగజచ్చిరి రాక్షసాది సహచర గణముల్
వగపొందిన వారలగుట
నిగమాగమ కీర్తనుండ నీ విని వారల్

తే. స్థూలసూక్ష్మములెండును లీలగడచి
అపర బ్రహ్మవు నీవౌదు అక్షయుండ
ఆది దేవుడ వనంత అప్రమేయ
ఉత్తమోత్తమ సర్వేశ ఊహ్యా తీత

తే. అన్ని దిశలకు వ్యాపించు అఖిలమీవు
జగము సర్వము నీవయో సంభవామ్వి
నాశ రహితుండ కరుణతో నన్ను గావు
నామ సంకీర్తనల్జేసి నతు లొనర్తు

క. తల్లివి దండ్రివి నీవే
ఉల్లము నందుందు వెపుడు ఉద్భవు వౌచున్
ముల్లోకమ్ముల జనులకు
చల్లని నీ మాట చాలు సమ్మతి నడువన్

క. కనులం జూడుము కరుణన్
అణువణువున యుందువీవు అసదృశరూపా
మునుపటి రూపము నొందుము
తనువది భరమౌచు చూడ్కి తలపవెనన్నున్

భగవానువాచ : అర్జునా!

క. పరి పూర్ణ మనంత మిదియ
పరమాత్ముని విశ్వ రూపు పార్థా నీకై
స్థిర మానసునై జూపితి
నరుడా నా సముడవీవు నాకగు వాడా!

క. వికలుడ గాకుము మనమున
అకలంకుడ విశ్వరూప మభయమె సుమ్మా
సకలము నేనేయనియెడు
అకలంకులు మాననీయు లభిమత శౌర్యుల్

సంజయోవాచ :

క. రాజా! కౌరవ జనకా!
నీ జనితుల కాజ్ఞలిడుచు నిర్భయువగుమా
నీ జనులందరి గతులను
భాజించుచు పల్కె కృష్ణ పరమాత్మివవే

అర్జునోవాచ :

క. అపు దర్జునుడని యెన్ యిల
ఉపకారుడ వైత్వి కృష్ణ ఉత్సుక పెరిగెన్
యిపుడధిరోహింతు రథము
రిపుసంహారుండ నౌ దరిహరా యనుచున్

భగవానువాచ : అర్జునా!

క. నీ జూచిన యీ రూపము
ఈ జగతిని నీకు సరిగ యింకొక డతడే
సంజయు డేకాత్మునుడై
రాజుకునై వ్యాసు కరుణ రణవిధి గనుటన్

వ. పార్థా! అనితర సాధ్యమగు నా యీ విశ్వరూప సందర్శనమునకై దేవ దానవ నాగ యక్ష గణము లెల్లరును తహతహ లాడుచుందురు. తపసులును దీనికినై తమతమ తపసులను ధారబోతురు. కాని అందర కును వీలు పడదు.ఒక్క భక్తి వలన మాత్రమే దీనిని అను సంధించుట

యును ఆవిష్కరించుటయును జరుగునది. అదియును నీ వొక్కనికై మాత్రమే. అన్యులకిది దర్శింప నలవి కానిది.

క. నిజమగు భక్తుడు మాత్రమె
విజయా నన్నూడగలడు వినియున్ కనియున్
విజయువునౌ కార్య కలన
అజ రామర శౌర్యవంత అర్జున భక్తా!

----

12 భగవద్గీత – భక్తి యోగము

అర్జునోవాచ :

క. అక్షర మవ్యక్తానిన్ / సుక్షితు భక్తింగొలుతురు సుస్థిర మతులై
    వీక్షించెడు వార్ల నడుమ / లక్షణయుతు లెవ్వరయ్య లాక్షణ గరిమన్

భగవానోవాచ :

క. సగుణా నిర్గుణ బ్రహ్మము / నగు ఆకార్ నిర్వికార అక్షయ తేజ
    మ్మగు నన్‌భక్తిని యెవ్వరు/తగువిధముల పూజసేత్రొ తాత్ము ్యలుదెలియన్

ఉ. ఎవ్వ డనూహ్య యోగగతి ఏకత సుస్థిత తన్మయుండగున్
    ఎవ్వ డచంచ లుండగుచు యెంతయు భక్తిని మానసంబునన్
    సవ్వడిలేని అవ్యయుని సద్గురు బ్రహ్మను ఆత్మనుం గనో
    ముఫ్వురు మూర్తులం అమిత మోదితుడౌచును వాడె నన్గనున్

క. సగుణా నిర్గుణ బ్రహ్మము / అగుపడి అగుపడక నుండు ఆంతర్యమునన్
    సగుణమె సులభము కాగా / అగపడ నానిర్గుణమ్మె అమితోపాస్నా
క. గడవం బెట్టుదు తెప్పగ / కడు సంతస భక్తి యుక్త కర్మల నన్నే
    కడు వేడుక గొల్వనయిన / మడుగగు సంసార సాగ్ర మావల నీదన్

తే. అన్యమెరుగని వాడవై ఆలసింప్క / అద్ది యిద్దియు అనకుండ బుద్ధిమంత
    సిద్ధమైనచొ మనసది శుద్ధ మగుచు / భక్తి యేర్పడు నాయందె రక్తిదనరి

తే. ఆలసింపక బుద్ధినన్ అభ్యసింప / అందుకొందురు దేన్నైన అభిమతార్థ
    ఆత్మ సంసిద్ధ మగుటతో అమరునన్ని / భక్తి పరవశ మైనచో ముక్తిగూరు

తే. అభ్య సనమందనాసక్తు వౌదువేని / సమత నాబుద్ధి కర్మల సలుపుమంతె
    మనసు తోడిదె సద్భక్తి మానవునకు / భక్తిదనరిన పురుషుండె ముక్తి కర్హు

తే. అదియు కాదనుకొందువో అన్నివిడచి/ఆత్మసంయమ వంతువై అఖిలగతుల
పనులు జేయుము నాయందెప్రాపుదవిలి/చేరుకొందువు ఆత్మైక చివరిమజిలి

తే. అభ్యసనకంటె నా శాస్త్రమధిక మగుడు/శాస్త్రమును కంటె ధ్యానమ్ము శక్తివంత
మద్ధి కంటెను ఫలదాన మన్ని కంటె / ఒకటి కొక్కటి మిన్నయౌ ఒకటి కొకటి

ఉ. నిర్మల బుద్ధియుం మరియు నీతికి మైత్రికి నిల్చువాడు స
త్కర్మల యిష్టుడై సమత గాఢ మనస్కుడు యోగ విద్య తా
దుర్మతి కాక ద్వేష సుఖ దు:ఖములన్నిట ఒక్కలాగునం
ధర్మము వీడకుండనౌ ధార్మిక చింతను డిష్ట నాకగున్

క. ఎవ్వనిచే భయ దు:ఖము / లెవ్వరికిని లేకనుండు యేర్పడు సుఖముల్
ఎవ్విధి వ్యాకులమొందక / నివ్వటిలునౌ శాంతి జగతి నిజమూహింపన్

క. అనపేక్షుడు కర్మ ఫలా / అనపేక్షత దుష్ట బుద్ధి అహమరి భోగ్తన్
వినయాపేక్షుడు భక్తిన / అనయము నా కిష్టుడనగ ఔటయు నాకున్

క. సముడై యెవ్వడకాంక్షుడౌ / సమ బుద్ధిన బోవునతడు సన్మతి దనరిన్
విమలాత్ముండై యుండునౌ / మమయగు ఆతండునాకు మరతునెవానిన్

గీ. సమత మానావమానాల సమత హృదయ
శత్రు మిత్రములందున సమత బుద్ధి
ద్వేష భావమ్ము లేకుండ దేనియందు
నిలచు నెవ్వడు శీలతం నియతుడగుచు
తృప్తి నొందుచు నెయ్యెడ నాప్తి గొనుచు
భక్తి భావన సద్భక్తి సక్త జనులు
ఇష్ట లందరు నాకైన శిష్ట జనులు

తే. భక్తి శ్రద్ధల ననుగొల్చు వరులకేను / మోక్ష సాధన దార్జూప్త మోద మలర
నన్నునమ్మిన నావార్ల నవదువిడువ/దెలియు మయ్యరో నాదారితెన్నులెవియొ

----

13 భగవద్గీత – క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము

ఓ పరాత్పరా! పరమ పురుషా శ్రీకృష్ణా!

అర్జునుడు అడుగుచున్నాడు :

తే. క్షేత్రక్షేత్రజ్ఞ విషయ మశేషముగను/ప్రకృతి పురుషలన్ దెల్పవే పరమ పురుష
జ్ఞాన జ్ఞేయమ్ము లన్ని విజ్ఞాన పరత / ఎరుక పరచు నా అజ్ఞాన మేర్చి విభవ

భగవానోవాచ :

తే. క్షేత్ర మన ఈ శరీరమే శ్రేష్ఠ వినుము / క్షేత్ర మందున్న జీవుడే క్షేత్రజుడును
జ్ఞానవస్తువు.పరమాత్మ జ్ఞేయమదియె/జ్ఞానజ్ఞేయముల్‌రెండభాజ్యముల నెరుగు

తే. జగతి జీవన జీవుడే జ్ఞేయ వస్తువు / క్షేత్ర మందలి జీవుడే క్షేత్రజుడును
అదియెనేనయో పరమాత్మ అప్రమేయ/జ్ఞాన జ్ఞేయము లొక్కటే జ్ఞప్తి గొనుము

తే. వినుము క్షేత్రజ్ఞు దెల్పెద విశదముగను
జీవులందలి జీవైక్య జీవ ప్రజ్ఞ
పంచ భూతాత్మహంకృతి ప్రాణ బుద్ధి
కర్మ జ్ఞానేంద్రియాత్మక కర్మగతుల
జ్ఞాన జ్ఞేయమౌ క్షేత్రజ్ఞు జాడ లరయ

క్షేత్ర క్షేత్రజ్ఞ సంబంధ జ్ఞానము :

తే. క్షేత్రమెర్గుము.భూతాత్మ సమ్మిళితము/అందుమనసు,బుద్ధేంద్రియాఅవయములు
ఆత్మ క్షేత్రాన ప్రజ్ఞతో అల్లుకొనుచు / అన్ని యొకటౌచు పుట్టనౌ అమ్మ పొట్ట

తే. పుట్టు వికృతులా క్షేత్రాన పొట్టయందు/రాగ విద్వేష సుఖ దు:ఖ రాగ భాజ్ను
సకల అవగుణ ఈర్ష్యాద్లు చాల గలవు/చేటు గొల్పెడు దుర్బుద్ధ్లు చెప్ప దరమె

తే. అటులె సత్కృతి సౌజన్య మాత్మజనిత/వినయ సౌశీల్యసద్భావ విషయగతులు
క్షమ శాంతమ్ము ఓర్మియు గడుసుదనము/మంచిచేసెడు బుద్ధియు మాటనేర్పు

తే. వంశ వృద్ధియు దైవత వాజిపేయ/ఆత్మ బోధన గురుపూజ అమల ప్రేమ
ఆటపాటయు అనువైన అమలబుద్ధి/కలుగు చుండును లోలోన కామ్యకలన

తే. పరమపదమున కనువైన ప్రజ్ఞకూడ/మనసునందున వెలుగొందుమహితయుక్తి
జన్మ సార్ధక మొందనౌ చర్చ నాదు/యితర మన్నియు వ్యర్ధమ్ము యిహ పరాల

తే. తిండి నిద్రయు మైధున దివ్య చర్య / జగతి కారణ కార్యముల్ జరుపనౌచు
పారమార్ధిక చింతనం బరగువాడు / హితుడు ఆప్తుడు నాకౌను హేతు గతుల

తే. ఇంద్రియ్వ్యాపారమొనరించుయిహతమహిత/అండగానుండుజ్ఞానార్ధమవ్యయాత్మ
క్షేత్రక్షేత్రజ్ఞ సంబంధ చిద్విలాస / మతడె జీవుండు దేహాన అవ్యయుండు

తే. జీవ జగతిని దాగుండు జీవ గతుల/బయట లోననుం బ్రహ్మమ్ము ప్రాకనౌచు
కానరాకుండు సూక్ష్ముండు కార్యవిదుడు/అంటి అంటడు క్షేత్రజ్ఞు డన్ని యెడల

తే. వెల్గులకు గూడ వెలుగగు వేయి వేల / అన్ని జీవుల లోనుండు ఆత్మ క్షేత్రి
సర్వలోకాల వెలుగించు సూర్యు భాతి/ఆత్మ వ్యాపారి దెలియుమా ఆత్మవిదుడ

తే. వెల్గు చీకట్ల వెనకుండు వే వెలుంగు / ప్రకృతి క్షేత్రజ్ఞ మాయయా ప్రత్యగాత్మ
జీవమనియెడు వాడు తా జీవులందు/పరమ పూరుష భోక్తయు పార్ధవినుము

తే. పుట్టుపురుషుండుప్రకృతిన భూతమయుడు/జగతిజీవులు గానొప్పుసంగతుండు
ఆదిఅంతము లేకుండ అవని గతుల/ప్రకృతి పురుషుల సంయోగ ప్రాభవాన

తే.ప్రకృతిగుణములాశ్వాసించుపరమపురుష/అతనిసాంగత్యగుణమునఅగుగుణాలు
మంచిచెడుగులురెండునుమహితబుద్ధి/అంటదాగుణమ్ములయందుఆత్మయెపుడు

తే. సర్వస్వాతంత్ర్య పరుషుండుసంయగాత్మ/సాక్షిభూతుండు విభవుండుసకల జీవ
కోటియందున అమరుండు కోవిదుండు/క్షేత్రక్షేత్రజ్ఞ అవిభాగ చెలగువెలుగు

తే. ధ్యాన యోగైక మార్గాల తనియుచుండు / జ్ఞాని క్షే త్రజ్ఞ ఆత్మైక జ్ఞాన సిద్ధి
గాఢనిష్కామ కర్ముడై గడగుముక్తి / మరల బుట్టడు యీభువి మాయయందు

తే. వినియుకనియునునన్నాత్మవిభుదమతిన/ముందువెన్కలభవదూరమందుగూడ
శ్రుతశరణ్యులుగురుభాజ్ఞశుద్ధులగుచు/మనుజులందరుతరియింత్రుమామ్కవినుము

తే. ఆత్మ తత్వజ్ఞ జిజ్ఞాసు వైన యోగి / హింస నొందదు తను దానహింస గాన
అమృతదేహుడై ఆత్మందు అమరుడగుచు/పరమపదమున విహరించుభవ్యయాత్మ

తే. సర్వ మాత్మయంచెర్గు యా కర్మ యోగి/అవ్యయంబగు పరమార్ధ మాత్మ దర్శి
సర్వసముడైన భావజ్ఞ నిర్వి కారి/అతడె పరమాత్మ దెలియుమా అవ్యయుండు

తే. క్షేత్ర క్షేతగ్వి భాగుడా క్షేమ కరుడు
మిధ్య యీ జగమంతయుం మిధ్య వినుము
అద్వితీయము అయినట్టి ఆత్మ యొకటె
చావు పుట్టుక లెప్పుడూ జరుగు చుండు
నిత్య నూతనమై వెల్గు నిర్వి కారి

తే. లింగ గుణ జాతి రాహిత్య సంగమాత్మ / ఆంతరంగిక భావమ్మె ఆత్మ రూపు
జాతిమతములు వేరైన జ్ఞాన మొకడె/సర్వ సముడైన పరమాత్మ సత్య మదియె

----

14 భగవద్గీత – గుణత్రయ విభాగ యోగము

భగవానోవాచ :

తే. సత్త్వ రాజస తామస శక్తి యుతతి/మూడు గుణములు దేహాన గూడు కట్టు
ఆట పట్టించు దేహాత్మ నభిమతాల / సమద లీలల దేలించు సమయగతుల

క. నిర్మలమైనది సత్త్వము / కర్మల తాగూడి నడచు కలుషము లేకన్
ధర్మమునెంచుచు మదిలో/దుర్మదములు మిగులు రెండు దు:ఖదగుణముల్

క. రాగాను రాగ రాజస / భోగాయుత శక్తిమంత్వ పూరిత మగుచున్
సాగు. రజో గుణవంతుడు / సాగించును దేహ యాత్ర సంభరితాత్మన్

క. తమ మజ్ఞాన గుణమ్మది / సమతనునది లేక నుండు సర్వము నేనే
కమనీయుడ ననుచుపలుకు/మమయను మోహానురాగ మాసురయగుచున్

క. సుఖ సత్త్వ రజో రాజస / మఖిలా తమ మాత్మ దు:ఖ మనుభవ పరతన్
ముఖ మందునె కాననౌచు/సుఖ భోగ తమో గుణమ్ము చూడక మునుపే

క. మంచిని పెంచును సత్త్వము/మించుచు రాజసతమముల మించినగుణమౌ
అంచిత ఫలముల నొసగును/కుంచిత దోసమ్ము కాదు గుణముల లోనన్

క. సకలేంద్రియ గుణ వాసన / వికసన అజ్ఞాన రూప్య వీధుల నెగసిన్
వికలత్త్వ రజస్తమములు / తకరారుగ పరిణమించు తాలిమి లేకన్

క. చెడు పనులల వాటగుటయు/కడు లోభము మోహమెచ్చి కావర పరతన్
అడుగిడి తమో గుణజ్ఞులు/కడు యిడుమల పాలు గారె కరణీయములన్

క. శమదమ సత్త్వగుణాఢ్యులు/అమలిన మహితాత్ములగుచు అమరులుకావన్
కమలిన రాజస తమసులు / తమకజ్ఞత విఙ్ఞ వీగి దయనీయులవన్

క.	పెరుగున్ జ్ఞానము సాత్త్వత / మెరుగౌ సుగుణాన్వితమ్ము మీరిన భక్తిన్
	తరుగజ్ఞానాభిరతము / మరుగౌచు రజస్తమముల మరువకు పార్థా!

క. గుణమే మూలము జనన మ / రణ సంభవ కారకములు రాజస తమముల్
రణ గుణ బాధా కలితము / అణిగుండదు అధిక తమము అంధత గూర్చున్

అర్జునోవాచ :

క.	గెలిచియు గుణముల నెవ్వడు / కలిలో పడకుండ మరల కాలోచితయై
	వెలిగా మర్త్యాసురముల / తెలుపవె యో! మాధవుండ! తెలివొందమదిన్

భగవానోవాచ :

క.	అన్నిట సముడై యుండును / మన్నించు, గుణత్రయాత్మ మత్సరుడవకన్
	ఎన్నడు ఆడడు యెగ్గులు / మన్నించుచు కార్యగతుల మహనీయ గుణా!

క. చెడుగుణముల తల పోయడు/విడువడు సద్గుణము లెవ్వి వినయుండగుచున్
దడియడు దేనికిని మనము / కడు శాంతత సంచరించు కార్యా చరణన్

క.	సతతము నన్నే మనమున / అతి వినయత గొల్చు చుండు ఆత్మోన్నతుడై
	సతి సుత పుత్రాన్వయ గుణ / రతిరమ్యుడు కాకనుండు రాజసుడయ్యున్

క.	తామస గుణుడై యున్నను / నీమమ్మున ధారణీయ నియతుండెవడో
	సామన దాన గుణమ్ముల / ధీమంతుండౌచు ముక్తి తెరువరుడగుచున్

క. అనురక్తుడు బ్రహ్మ గుణుడు/మనమున చింతించు చుండు మమయని నన్నున్
జననేరడు పాప గతుల / దను దానుగ ముక్తి రతుడు ధన్యుండిలలోన్

\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-

15 భగవద్గీత – పురుషోత్తమ ప్రాప్తి యోగము

శ్రీకృష్ణ పరమాత్మ :

క. ఊర్ధ్వ గతి మూలమగునది / పార్థా! సంసార తరువు పాకుచు భువికిన్
సార్ధకుడా పురుషోత్తమ / మూర్ధాభి వ్యక్తు నరయు మోదాత్ముడిలన్

తే. దిగు. పరంపరా వృద్ధిగా దివ్య శక్తి / త్రిగుణ శాఖాపరమ్ముగా తీవ్ర గతుల
విషయవాంఛలే పుష్పాలు విరియనగుచు/భక్తిఫలములు కాయు భవపు పంట

తే. మూల మెరుగంగ లేరయో మూఢ మతులు
తుదయు మొదలును మధ్యయుం తోచ నవదు
వాస యోగ్యమ్ము ఆశయా పాశ బంధ
మమత గొల్పెడు తను తర్వు మానవాళ్కి

తే. భవపు తరువది గూల్చనా బ్రహ్మ చర్య / రాగ మెరుగని వైరాగి రాల్చ గలడు
శరణు జొచ్చుచు నావల శ్రవణ చింత్న/తెలియనౌ–నాది పరబ్రహ్మ తెరవులెల్ల

క. చేరగ నౌదురె బ్రహ్మము / సారమతుల్ కాక మనుజ సత్తము లాత్మన్
వారును వీరను అలసుల్ / వేరౌ మార్గాను సరణి వేద్యులు కాకన్

తే. అఖిల దీప్తమ్ము బ్రహ్మమ్ము అద్వితీయ/పరమ పదపీఠి ఫల్గుణా! పాప రహిత
సాటియౌదురె సూర్యుండు చంద్రుడగ్ని / వేద వేద్యులు ఎరుగనౌ వే వెలుంగు

తే. అవతరించుచు జీవులు అవనియందు/పరము నెంచుచు గతజీవ ప్రాణి కోటి
కాయ ఖర్మల భాగ్యాన కాల గతుల / పాకులాడుచు పురుషోత్మ ప్రాప్తి నొంద

తే. మనసుయింద్రియ విషభోగ మమతగూర/వివిధ భోగోప భోగాల వికలురౌచు
చూడ నౌదురె బ్రహ్మన్ని సోమ్ర పరత / చివరి అవసాన కాలాన చేష్టలుడుగ

క.	పురుషోత్తము గననేరరు / నరజన్ములు బుద్ధి హీన్లు నమ్మిక కరువై
పరి పరి చచ్చుచు బుట్టుచు / అరి హరు నా ఆత్మ భవుని ఆనందాత్మున్

క.	అసదృశుడా పురుషోత్తము / వెసనంటక ఆత్మ గనక వెంపరి గుణులై
కసవూధ్చిన గతిరోయక / విషయేంద్రియ భోగ కలిత వెఱ్ఱులు అగుచున్

క.	ఆత్మ జ్ఞానము లేకను / ఆత్మా నాత్మావివేక మంటని బుద్ధుల్
ఆత్మోన్నతి గననవ రూ / హాత్మను లవిక మదులు హాస్యాస్పదులర్

క.	తేజము ఓజము నేనే / సాజమునై ఆత్మనుందు సర్వము నేనే
భూజనముల యాత్మలు గో / రోజనమంటిన కతాన రోషజ్ఞాన్తన్

క.	కన నేరరు నన్నాత్మను / విన నొల్లరు పారమార్థ విషయ జ్ఞానుల్
మును జేసిన కర్మ వశులు / తనయాత్మనె యెరుగ లేరు తక్కువ బుద్ధిన్

వ.	వినుము పార్థా! పరమార్థా! ఈ దేహాదుల యందు గల జఠరాగ్ని స్వరూపుడను, ప్రాణాపాన సహాయుడను, హృదయాంతర్గతుడను, తెలివి, మతివ ంరుపు మొదలగు గుణము లన్నిటికిని కారణము నేనే. వేదవేద్యుడను నేనే. వేదాంతమును నేనే.క్షర – అక్షరములు రెండును నేనే. ప్రాణ పూర్వక పూర్ణ పురుషుడను నేనే. క్షరములు, యీ భూ, భూతతతులు. కూటస్థాక్షరుడను నేనే. ప రమాత్మ యననౌ పురుషోత్తమును నేనే. త్రిభువన భర్త, నభవుడ, పరమేశ్వర, అవ్యయుండ, పరత్త్వము నేనే. అతీత అక్షర భావన నేనే. పురుషోత్తముడ నేనేనని వేద విదులైన పెద్దలు మునులు పల్కుదురు. అమూఢతయెవడు నన్నెరుంగునోవా డు నన్ను గనును.వినును. గొనును. నాయందే లీనమగును.

----

16 భగవద్గీత – దైవాసుర సంపద్విభాగ యోగము

శ్రీకృష్ణ భగవానువాచ :

క. పావన గుణావ గుణములు / దైవత రాక్షసము లనెడు దైవిక శక్తుల్
సావనత పల్కెదను విను / కావించెడు వారి వారి ఘనతర బుద్ధుల్

క. శాంతము శౌచము దానము / దాంతియు సత్యమ్ము శమము ధర్మోద్ధతియున్
యెంతయు దైవత గుణములు / కాంతియు సౌశీల్యబుద్ధి కరుణా క్షమయున్

క. అతివినయము వంచన గుణ/మతిమంతత మౌఢ్య పరత మత్సర గుణమున్
దృతి దూలి పెచ్చు రేగుట / పతితుండన రాక్షసత్వ భావము లరయన్

క. మరియును దురహంకారము/పరనిందయు పాప కర్మ భయమది లేకన్
పరమెంచని దురిత పరత / తర మెంచని పోటరిక తధర్మపు చేష్టల్

క. యుద్ధోన్మాదము హింసయు/కృద్ధ గుణ మ్మసహనమ్ము క్రూరపు బుద్ధుల్
పద్ధతి కానట్టి నడత/రాద్ధాంతిక హేతు వాద్న రాక్షస వృత్తుల్

క. స్త్రీ పురుషుల సాంగత్యత/యీ పుడమిన సృష్టి కార్య మేర్పడు ననుచున్
యీ ప్రకృతియె మూలమంచు/యేపురుషుని వలనకాదు యిహపర జగతుల్

క. అను వార లనీశ్వర వా / దనులు అద్వైతులు ననుచు దర్పిత మతులున్
తను కామ్య తనాచారులు / జనులనగా జనదు వార్ని జర్జర దేహుల్

క. దురుసులు దుర్మార్గులనం/చరియింతురు పాప గతుల సంపద లెగయన్
పర మనునది మనసెరుగని/వరగర్వులు వీర యోద్ధ పామర బుద్ధుల్

క. తానే గొప్పని దలచుచు / యేనాడును దైవ గతులు యెంచరు మదిలో
మానావ మాన హీనుడు / తా నెంచడు అసుర భావ్న దనుజుండవనిన్

క. హర భక్తుల మంచు దెలివి / హరి ద్రుంతుము పట్టికట్టి హరి యేడున్నన్
అరియగు నా హరిమాకను/దురహంకారులు దనుజులు దుస్సహకరులన్

క. వదరు గుణోన్నతిదర్పులు / మదోద్ధతులు మూఢమతులు మత్సరబుద్ధుల్
అదయులు వైష్ణవమన్నను / కుదరని వారలును దైత్య కోద్ధతి ధూర్తుల్

క. తామస రాక్షస వృత్తులు / కామాతుర బుద్ధి హీన్లు గర్వోన్నతిమై
తామెరుగక విష్ణుమహిమ / వేమారులు జననమరణ విధి వశులగుటన్

క. తామస రాక్షస తెరవులు / కామనమౌ నరక కూప ఖర్మల గతికిన్
సామము ధార్మిక మెరుగరు / ఆమనులౌ క్రూరతెరవు లవుటయు వినమే

క. దైవమును నమ్మ వారలు / యేవంతలు లేక నుంద్రు యెంతయు సుఖతన్
పావన మతులై నడచుచు / సావంతులు గాగ నుంద్రు సద్భవ యోగ్యుల్

క. విను మర్జున! నన్కాదని / తను జాడ్యత ధర్మ హీన్లు తామస వృత్తుల్
పని వినుచుకు దూరుమతులు / కనజాలరు నన్నుయెపుడు కార్పణ్యముతోన్

----

17 భగవద్గీత – శ్రద్ధాత్రయ విభాగ యోగము

శ్రీకృష్ణ భగవానువాచ :

క. గుణములు మూడనివినుమా/అణకువె శాంతమను సత్త్వమందురు విభుదుల్
గణియింప్క రజస్తమములు / అణగింపను జూచు సత్త్వ మహనీయతనా!

క. శ్రద్ధయనునదే ముఖ్యము / యిద్ధ చరిత మాత్మ మోక్షమేర్పడు టదియున్
కృద్ధులు కనలేర్బ్రహ్మము / బుద్ధిన మాత్రమ్మె యగును బుధగుణ చరితా!

తే. సత్త్వరాజ్సతామ్సాదులుసమముగాదు/సత్త్వమనునది శాంతముక్షమయుగూడ
రాజసమ్మది రమణీయ రమ్యగుణము/తామ్స మనునద్ది దుస్సహ ధర్మ బుద్ధి

తే. గుణములలవడు జనజీవ్న గోప్యగతుల/బుద్ధిపూర్వక మగుచునా సిద్ధ ఫలము
మర్మమేర్పడు తన్మార్గ మమత కొద్ది / కర్మ గతముల కతీత్డు కాదు జీవ్డు

క. కర్మ గతుల బ్రహ్మార్పణ / నిర్మల మానసపు యజ్ఞ నియమిత చరణన్
ధర్మాధర్మ వివేచన / మార్మోగదె సత్త్వ గుణము మహనీయమునై

క. ఆశించెడు ఫల యాగము / నాశి కదా కార్య గతుల నధ్వర శీల్తన్
పాశవికము ధర్మ చరిత / సంశయమగు మాట కాదె సద్విధ బుద్ధిన్

క. తా జేయుట రాజసమది / భూజనముల గొప్ప కొరకు పూజా క్రతువుల్
యేంజేసిన తామస మగు / భోజన తర్పణములేని బుధ విద ఘోషల్

వ. సదాచారము, బ్రహ్మచర్యము, గురుపూజన మహింసయు, ఋజుత్వ
నత్రువర్తన, ప్రియ భాషణ, నిరహంకారము, సుస్వర వేద పఠనము,
మొదలగునవి పచోరూప క్రియా తపస్సనబడు. మౌనము మానసికము
భగవదను సంధానము యోగము మానవులలో భగవానుని గనుటయు
మనోన్నిగ్రహములు సత్త్వ మానసిక తపస్సు నాబరగు. ఆత్మతృప్తిగా,

కాలోచిత పాత్రోచిత అతిథి అభ్యాగత పూజనము, ఆకలెరిగి అన్నమిడుటయు, నిరాధారులకాధార మగుటయు, నీటి వసతి గల్పించుటయు, మొక్కలు నాటుట, పశు పక్ష్యాదులకు సహాయపడుటయు సాత్విక క్రియా తపస్సు అనబడు. ఇతరుల నియంత్రించుచు బాధాకరముగా చేసెడు తపస్చర్య తామస యజ్ఞముగా తెలియనగు. ప్రత్యుపకారార్థమో దానాదుల ఫలమర్థించుచు పరహితమనుచున్ మనమున స్వస్థత లేకను వగచుచు జేసెడు దానాదిక క్రతు చయములు రాజసమగున్.

క. ఓంకార్ప్రణవము మంత్రము / సాంస్కృతి బ్రహ్మముకు నాంది సచ్చిత్ఆత్మమ్
ఘీంకృత వేదాధ్యయ నభ / యంకర యజ్ఞముల సేత అభిమత సిద్ధౌ

క. సత్ అన బ్రహ్మకు చిహ్నము/చిద్ అనుటది ఆత్మ రూప చేతన పరమున్
ఓం అను మంత్రము మూలము/నా అనుటది ఆదిబ్రహ్మ నాదామృతమౌ

తే. శ్రద్ధ తన్మయ భావనా సిద్ధ పురుష / వృద్ధి పొందుమా నా మాట వృద్ధిదమ్ము
శుద్ధ ఆత్మయె బ్రహ్మమ్ము యిద్ధ చరిత / శ్రద్ధ గనుమయ్య కార్యార్థ బుద్ధిమంత

----

18 భగవద్గీత – మోక్ష సన్యాస యోగము

పార్ధయోవాచ :

తే. నీరజాక్షుడ సహమోక్ష నిఖిల లోక/త్యాగ సన్యాస ముల్దెల్పు దాపకుండ
అనుచువేడెనుకృష్ణునాఅర్జునుండు/అంతపరమాత్మవినుమంచుఅనియె నిట్లు

భగవానోవాచ : (కర్మయోగ విభాగము)

తే. ఆశ వీడుటె మదిని సన్యాస మంద్రు / కర్మ ఫలముల వీడు సద్ధర్మ త్యాగి త
నకు దానుగ పురుషార్ధ తత్పరుండు / కర్మ ఫల రాగి మోక్షమ్ము కాన నవడు

తే. త్యజనమొనరింత్రు ఫలకర్మ త్యాగధనులు / కామితార్ధుడు కాడెపుడుకర్మయోగి
ఆశనొందదుమదిని సన్యాసి యెపుడు/మోక్షదాంతులుతెలియుమా ముక్తిపరత

తే. కర్మ పుట్టువు జగ జీవి ధర్మ గతుల / ఆత్మ కర్మము మొదలుగా ఆచరించ
నగును. సద్ధర్మ కార్యాలు అవని జనులు / విడువలేనిది కర్మమ్ము విధి విలాస

తే. కర్మ యోగులు కార్యాలు గడుపుచుంద్రు/నిర్మలాత్మ లకాంక్షిత నియత వర్తన
ధర్మ తత్పర మతులు స్వధర్మ యుక్తి / మర్మమెరుగని ఆత్మజ్ఞ కర్మ గతుల

తే. సాంఖ్య యోగజ్ఞ వర్తింత్రు సమతబుద్ధి/భక్తి భావన మతులౌచు భవ్యగుణులు
ఆత్మ నెరుగనౌ నన్నెపు డభిమతార్ధ / ముక్తి మోక్షైక్య తత్పరా యుక్తి దనరు

క. తగదు అకర్మము జనులకు / నిగమమ్ముల వాక్యమిదియ నిర్మల మతిమన్
తగదు త్యాగమనుటయును / మగసిరియును కాదు వినుము మాధవుమాటన్

తే. సర్వ సముడౌచు కర్మల నిర్వహించు / ఫలములందున సక్తత బరగ నవడు
తత్త్వనిధి కార్యగతులందు ధర్మపరుడు / మోక్షసన్యాసయోగి సముండునగుట

తే.	ప్రియము జూపదు తనుదాన ప్రియుడు కాదు
	భక్తి తత్పర మతియౌను పరమునందు
	పనుల యందున జూపదు భయము భీతి
	సత్త్వ గుణ దీప్తి వెలుగొందు శాంత చిత్త

తే. కర్మలొనరించు కామ్యార్థ కలితుడగుచు / కర్తగానంచు మదిలోన గర్వముడిగి
సర్వ కర్ముడు కార్యజ్ఞ నిర్వికారి / అభవ విభవుండు దైవమ్ము ఆత్మ విభుడు

క.	సుగతికి ముక్తికి కర్మము / తగు విధముల దోహదమ్ము ధరణీజనికిన్
	అగు కారణ గత సిద్ధియు / వగపొందక జేయు సత్త్వ భావన మదిలోన్

తే. కర్మ సిద్ధింపనగు నైదుకార్య గతుల / దేహయింద్రియా హంకార దివ్య ప్రేరణ
తనువు మమతయు కర్తృత్వ ధార్మికత్వ / సత్త్వ సద్గుణమును అనాసక్త బుద్ధి

తే. కర్మ సాఫల్య మొందనౌ కామ్య కలిత / జ్ఞాన జ్ఞేయము జ్ఞాతయు చేతలవుత
కార్యకరణీయ కర్తృత్వ ఘనతకెక్క / ధర్మ మాత్మన జ్యోతమ్ము తగుల మగుచు

వ.	భూత పంచకము లందన్నింటను పరమాత్మనే దర్శించునది సాత్వి కత్త్వము. ఏకత్వ స్వరూప పరమాత్మను భూతము లయందు వేర్వేరుగా చూడనగుటది రాజసము. సకలము దేనికదియే అనునది (కార్యా కార్య ముల యెడ) అల్ప బుద్ధి అనదగు తామసము. ఇవి గుణ విభాగ స్వభా వములు. బ్రహ్మార్పణముగా సర్వ సమత బుద్ధితో విహిత సుగుణ కర్మాచ రణుండు సాత్త్వికుండగు. కోరికలు ఈరికలెత్త ఆడంబర ఆయాశ కర వీరోచిత కర్మలు రాజసమగు. ముందు వెన్కలు గణింపక అనాలోచితము గా శ్రమించుచు మోహావేశ పరత్వ కర్మలు తామసమును, చెడు అగు.

తే.	నిగ్రహములేని మానసనియత మోస/కారి వంచనుం డవివేక కర్మనుండు
	కుత్సితుండును దు:ఖ్మనో కోపబుద్ధి/తామసోద్ధుర దుర్మార్గ తత్త్వ గుణుడు

తే. నిత్య కర్మిష్టి ఉత్తమ నియత బుద్ధి / కర్మ ఫల మం దనాసక్త ధర్మ సేత
త్యాగనిరతియు సౌశీల్యదానగుణుడు/సత్వశాంతుండుదాంతుండుసత్త్వుడగును

తే. గాఢరాగాను భోగ్మయ కర్మణుండు / చపల చిత్తుండు కడు లోభి చంచలాత్మ
ఫలములందున ఆపేక్ష పార్ధవినుము / రాజసాద్గుణ సంగతా రసమయుండు

తే. బుద్ధి కర్మానుసార ణిబద్ధ మగుచు
చేయనగు నవ దనుమదిం చింత జేసి
భయము అభయము మోక్ష సంబంధమెరుగు
టదియసాత్త్విక బుద్ధియంచంద్రు బుధులు

తే. దేని బుద్ధిన మనుజుండు ధర్మమెరుగు/చేయనగునది చే్రయాన్ది చింత జేయు
అట్టి తెలివొందు మదిలోనదిట్ట యగుచు/అదియ రాజసబుద్ధి యంద్రు పార్ధ!

తే. ఎట్టి బుద్ధిన అవివేక్త ఎరుగ నవక / ధర్మ సంశయులవుదురో ధరణి జనులు
మంచిగణియింప్కమదిలోనిమాయవసత/అదియెతామసబుద్ధియఅంద్రువిజయ!

తే. ఎట్టిధైర్యానమనుజుండుఇంద్రియాల/విషయసక్తుడు కాకుండు విజయుడగుచు
మనసునరికట్టగల్గునో మహితగుణము/అట్టి ధైర్యమె సాత్త్విక మౌను పార్ధ!

తే. ధైర్యమెయ్యది నడిపించు ఆర్య జనుల / సఫల తాపేక్ష ధర్మార్ధ సద్వి ధిజ్ఞ
పురుషపురుషార్ధ సంసేవ్నపూజనీయ/మట్టి ధైర్యమ్మె రాజసంబగుచు వెలయు

తే. ఎట్లుమనుజుని విడువక ఎల్లవేళ్ల/మదము నిద్రయు భయమును మత్సరమ్ము
పట్టి పీడించు బుద్ధినింపాప మనక / అట్టిదౌ దీప్త తామసంబగును విజయ!

వ. సాత్త్విక సుఖము – తొలుత కష్టమైనను అధ్యాత్మన క్షేత్ర విద్యలందు

అనగా దైవానుగుణ ధ్యాన, ఆసన, ఆహార, నియమములయందు అభ్యా
సన కాలమున క్రమ గతిని ఉత్సాహ ఆనందములు పొందనగునా
సుఖము సాత్త్విక సుఖము నాబడు.
రాజస సుఖము – తొలుత క్షణిక మగునవి యైనను సాంగత్య సుఖము
లు మనుజుని ఆనంద పరచనౌచు క్రమ గతి అంత్యకాలమునకు విషమ
ములుగా పరిణమించునో అట్టిది రాజస సుఖము నాబడు.
తామస సుఖము – నిద్ర సోమరి తనము అప్రమత్తత మున్నగునవి ఆ
రంభమునను, అంత్య సమయమ్మునను గూడ మోహ అజ్ఞానములను
కల్గించునో అట్టిది తామస సుఖమగు.

తే. ప్రకృతిమాయానిలయమంద్రుపాపభరము/ప్రకృతిజనితములందున పాడవనిది
లేదుస్వర్గాదిమర్త్యములయందుపార్థ!/మాయపుట్టువు గిట్టువుల్ మహిమ నాదు

క. నాలుగు జాతుల జనములు / వీలగు సంస్కార కలిత విశదపు కర్మన్
చాలగ జేయుట తమ తమ / కాలాన్గుణ ధర్మ మదియ కాదన గలమా

తే. నిజముతపయజ్ఞ మింద్రియ నిగ్రహమ్ము/సుజనసాంగత్య సత్శీలశుచియునాత్మ
సాజనిత బుద్ధి ధర్మముం సత్య వాక్కు / బ్రహ్మ జాతుల స్వభావ కర్మ లెరుగు

తే. కీర్తి తేజస్సు సామర్థ్య వీర శూర / యుద్ధ సంస్థవ స్థిరత్వ యుక్తి పరత
సహజధైర్యము స్థైర్యముంసాహసమ్ము/క్షత్రియాన్వయకర్మ నియంత్ర్ణ మరయ

తే. ఆయ వర్తకమౌ వ్యవసాయ మదియు/గోవు సంరక్ష్ణ వ్యాపార గోప్య గతులు
వైశ్యజాతుల చేతలౌ వసుధజనుల / సమయు సంసేవ్న ధర్మముల్ శూద్ర కర్మ

తే. విధివిహిత కార్య గతి తమ విధుల నెరుప/నౌచుక్రమ గతిజ్ఞానులుఔదురెవరు
వారు దేహాంత రులునౌచు చేర్రు నన్ను/పార్థ విధి హిత కార్యులుపాపరహిత

ఉ. ఎవ్వని చేజనించు జగమెవ్వని చేవెలుగొందు చున్నదో
యెవ్వని భావనా పటిమ యెట్టులచక్కృత నాటకీయతన్
సవ్వడి కాక నేనడుపు శర్వుని లీల లెరుంగనై మదిన్
దవ్వుల నుండియే కొలుచు ధన్యులరౌటది యెట్టి వార్లకో

మ. స్వపరాధర్మ మెరుంగుచున్ కుదురుగా స్వధ్ధర్మమీదేర్చుచున్
అపరాధమ్మని తెల్సుకో యితరముల్ ఆంతర్య భావమ్ములన్
ఎపుడీ మానవులెల్లరుం సుమతులై ఏకాంత విద్విజ్ఞులై
అపురూపాత్మను గొల్తురో విడువడుం ఆవార్ల పాప్కర్మముల్

క. కర్మాచరణము ధర్మము / నిర్మలమతి అగ్నికార్య నిర్వహణమ్మున్
ధర్మోద్ధతి కష్టమయిన / నిర్మలమా ముక్తి పరత నేర్చుము దానిన్

(జ్ఞానయోగ విభాగము :)

క. సందియ మందకు నిగ్రహు / డింద్రియ లోలుపత కాని యింగిత బుద్ధిన్
డెందమ్మున కోర్కెరుగని / వందిత చరణుండు పొందు పరమార్థములన్

క. వినుమా! నిష్కామ్య గతుడు/అనుపమ పరమార్ధ సిద్ధులగు నా జనముల్
తనియుచు పొందెడువిధముల/వినిపింతును కుంతిపుత్ర విపులముగాగన్

క. నిర్మల యేకాంత పరత / నిర్మల మతి నిగ్రహుండ నితర ధ్యానా
ద్కర్మల అక్రోధన స / త్కర్ములు బ్రహ్మమును గనుట తథ్యము సుమ్మా!

క. జీవన్ముక్తుడు శాంతుడు / పావన నిష్కామ్య గతుడు పరముంగొను యే
భావము లేని ముముక్షువు / కావాలని కోరడెద్ది కార్యార్థములన్

క. అనయము నన్నేగొల్చుచు / వినయత దీపింప నగుచు విబుధుండగుటన్
ననునెరిగిన నాభక్తుడు / వినుమన్నిట నాదు దృష్టి వే గొను ముక్తిన్

క. శరణాగతి పరమార్ధత / పరహితమౌ కార్య బుద్ధి కర్మాచరణన్
నిరతము నా ధ్యాన రతుల / మరువక నేనిడుదు ముక్తి మాధవునగుటన్

క. జ్ఞానాత్మన భక్తి పరత / నానా కార్యార్ధ గతుల నాపరతంత్రుల్
యేనాటికి మరువనవరు / నీనా బేధమ్ము లేని నిర్మల చిత్తుల్

క. నాభక్తులు నా జ్ఞానులు / యీ భువి సంసార ద:ఖయిడుమలు బాసిన్
నిర్ భయులౌదురు నాచే / యేభయములు లేని ముక్తి యెర్పడు వార్కిన్

క. ఒకచో నాకాదందువ / యెకసక్కెములాడనౌచు యెయ్యెడ నైనన్
సకలము నీక్షాత్రగుణ మ / నుకూలతను వొనరజేయు నార్జవ యుక్తిన్

క. దేనిన విముఖత జూప్దో / దానిన నామాట చొప్పు ధర్మము చేతో
మానిత గుణ సమరోద్ధతి / నానియతుడ నమ్ము నన్ను నాగల భక్తిన్

క. లీలా నాటక మార్గణ / కీల్బొమ్మవు నాదు యుక్తి కిమ్మనకుండా
కాలా గతుడవు లెమ్మా / ఆలస్యము చేయ నవక అభయంకరువై

క. నామది యనురక్తుండవు / యేమరకన్ నాదు మాట యేర్పడ హృదిలో
పామరుడవు కాదు వినుమ / ధీమంతుడ ముక్తి పధుడ ధీధిత బుద్ధిన్

క. గుహ్యాతి గుహ్య యోగము / అర్హులకే గాని అన్యుకవదుర తెలుపన్
యిహపర సాధక శాస్త్రము/బహుయోగ్యుడవగుచు మెలగుపార్ధా! బుద్ధిన్

క. హితుడవు కావున అర్జున! / మతిమంతత వినుపనౌదు మరి మరి నీకున్
అతి గోప్యము గీత వినిన / అతులితమౌ భక్తి పరత అభయుడవౌద్వున్

క. ఎవరేనియు నను భక్తిని / నవనీతుడనంచు గొల్వ నమ్మిక తోడన్
భవబంధమ్ములు తొలగును / అవతల పొందుదురు నన్ను అభిమతసిద్ధిన్

క. శరణాగతు విశ్వాసుల / తరుగని పరిపూర్ణ భక్తి తత్పర మతులన్
యెరిగీయెరుగని బుద్ధుల/మరువను దరిజేర్చుకొందు మమతలు తొలగన్

క. తెలుపగ రా దీ గీతను / తెలియని గురు సేవ నిరతి ధిక్కార్గుణికిన్
అలసత్వ హీన కుజనికి / బలహీనత బుద్ధి మాంద్య పాపాత్ములకున్

క. నాదగు గీతా బోధల / వాదోద్ధుర బుద్ధి కుశుల పావన గుణికిన్
వాదన తంగీత మహిమ / యేదో విధి బోధ చేయ యేర్పడు పరమున్

క. గీతాచార్యుని బోధలు / సాతానుల విష్ణుచిత్త సత్సంగుల చేన్
గీతా రక్తత విన్నను / యేతావుల నున్న గాని యేర్పడు ముక్తిన్

క. కడు భక్తి గీత భాష్యము / వడి నెరుగుట యజ్ఞ సమము పావనమతులై
అడనెడ వింటూపలికిన / అడుగిడుదురు ముక్తినింట అభయులునౌచున్

క. ఎవడీ గీతాశాస్త్రము / కడు వేడుక శ్రద్ధ తోడ ఘనతర బుద్ధిన్
విడువక పఠియించనైన / పడడెప్పుడు మాయలోన భవభయముడుగున్

క. విన్నావా! నాబోధము / యున్నావా ధృడత చిత్త నుత్సాహుండా
సన్నద్ధుర యుద్ధానికి / నన్నియతుడ నాదు మాట నయవిద విజయా!

అర్జునోవాచ : అచ్యుతా! పరంధామా!

క. వీడెను మోహము తమమును / కూడితి నా భాగ్య వశత కృష్ణా నీతో
ఆడింపు జగన్నాటక / మాడెద నీవాడి నట్లు ఆయుధ మంటిన్

సంజయోవాచ :

క. కురునృప వ్యాసాను సుగతి / పరమోదిత గీత వింటి భవనాశకరిన్
తిరమతి గొల్తును భక్తిన / అరుదౌ భగవాన్ను కృష్ణ నాపరమాత్మున్

క. స్వయముగ వింటిని కంటిని / దయ నా నరున కిడు బోధ తన్మయ పరతన్
నయవిధ నాభాగ్య వశత / నయనా నందముగ జూస్తి నారాయణునిన్

క. రాజా! ధృత రాష్ట్ర విభవ / భూజన పరమార్ధతరు పూజిత గీత్నా
యోజనకే అందనదియ / భాజన గుహ్యమ్ము నాదు భాగ్యత వింటిన్

క. విశ్వము తనదౌ రూపున / విశ్వాత్ముని దర్శనమ్ము విభవము కంటిన్
ఆశ్వాసించుట భాగ్యము / శాశ్వతు నాబ్రహ్మ మయుని శరణా గతునై

క. నరుడును నారాయణుడును / తిరమతులై నిల్చు చోట్ల తీరును జయమై
అరుదగు ఆ జయ శబ్దము / కరవౌనే కృష్ణ పార్ధ కలసిన వొకటై

ఇది శ్రీకృష్ణ పరమాత్మ ప్రబోధిత భగవద్గీత సంపూర్ణము



రచయిత : మండపాక చినజోగిరాజు

పుట్టినస్థలము : వడ్డాది, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్
పుట్టిన తేది : 01 – 10 – 1930
ఉద్యోగము : టీచర్
అభిరుచులు : గ్రంధ రచన, సత్సాంగత్యము, చిత్రలేఖనము, చదరంగము, సమస్యాపూరణ, ఆశువు
బిరుదులు : కవిరాజు, శ్రీ, మహాకవి

ఇతర రచనలు

సూర్యస్తుతి (నక్షత్రమాల)

వేంకటరమణా శతకము (శ్రీనివాస కళ్యాణము)

కళ్యాణ వెంకటేశ (గీత శతకము)

భువనవిజయము (పద్య నాటకము)

రామాయణము (కంద పద్య కావ్యము)

శ్రీమదాంధ్ర మహా భారతము (చంపూ కావ్యము)

శ్రీమదాంధ్ర మహాభారతము (చంపూ కావ్యము)

శ్రీ కృష్ణ లీలా తరంగిణి (మహాభాగవత పూర్వార్ధము–పద్య గ్రంధము)

ఉత్తర హరివంశము (మహాభాగవత ఉత్తరార్ధము–పద్య గ్రంధము)

కుమార సంభవము (పద్య కావ్యము)

రాఘవ పాండవీయము నకు (రామాయణార్ధము మరియు భారతార్ధము)

జీవబ్రహ్మైక సిద్ధి (తత్వ విచారణ)

కాళీస్తవము (పద్యములు)

ఉపనిషద్సారము

కరోనా ప్రహసనము

ఆత్మ ప్రబోధము

దుర్గా స్తుతి

భద్రకాళీ వీరభద్ర పరిణయము

Still Alive (An Immortal)